30.01_Thur-Tharanam 1-8.qxd 1/29/2024 7:13 PM Page 1




www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**మంగళవారం** జనవరి 30,2024
శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - హేమంత ఋతువుపుష్య మాసం - బహళ పక్షంతిథి:పంచమి పూర్తి వారం:మంగళవారం (భౌమ్యవాసరే) నక్షత్రం:ఉత్తర రా7.47 వరకు యోగం:అతిగండ ఉ9.11 రకుకరణం :కౌలువ రా7.19 వరకు తదుపరి తైతుల తె6.16 వరకువర్జ్యం:తె5.01నుండిదుర్ముహూర్తము:ఉ8.52 - 9.37 మరల రా10.57 - 11.48అమృతకాలం:ఉ11.48 - 1.34 రాహుకాలం:మ3.00 - 4.30యమగండ/కేతుకాలం:ఉ 9.00 - 10.30సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 128 వైఎస్ఆర్/కడప మంగళవారం, 30 జనవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 128 YSR/KADAPA Tuesday, 30 January 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# రాజ్యాంగకర్తలకు రామరాజ్యమే స్ఫూర్తి

### మన్ కీ బాత్'లో ప్రధాని వ్యాఖ్య

దిల్లీ: జనవరి 29 (తరణం బ్యూరో)అయోధ్య రామాలయంలో బాలరాముడి ప్రతిష్ఠ దేశంలో కోట్ల మంది ప్రజలను ఏకం చేసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ఆ సమయంలో దేశ సామూహిక బలం వ్యక్తమైందని అన్నారు. ఈ ఏడాదిలో తొలి మన్ కీ బాత్ కార్యక్రమంలో మోదీ ఆదివారం మాట్లాడారు. రామరాజ్యంలో సాగిన పరిపాలనా విధానమే మన దేశ రాజ్యాంగ రూపకర్తలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ కారణంగానే అయోధ్యలో రాముడి ప్రతిష్ఠ జరిగిన ఈ నెల 22న 'దేవ్ టూ దేశ్', 'రామ్ టూ రాష్ట్ర' అని పేర్కొన్నట్లు వివరించారు."ప్రతి ఒక్కరి మనోభావాలు ఒకే రకం. ప్రతి ఒక్కరి భక్తి కూడా అంతే. ప్రతి నోటి వెంట రామ నామమే మోగింది. అందరి మనస్సుల్లో ఉన్నది రాముడే.ప్రస్తుతం చాలా మంది రామ భజనలు చేస్తున్నారు. రాముడికి అంకితమవుతున్నారు. ఈ నెల 22న రాత్రి దేశమంతా రామజ్యోతిని వెలిగించి దీపావళిని జరుపుకొంది. ఈ సందర్భంగా దేశ సమష్టి శక్తి ప్రకటితమైంది.అదే అభివృద్ధి చెందిన భారత్ ప్రతిజ్ఞకు ఆధారం. ఆ శక్తే దేశ పురోగతిని నూతన శిఖరాలకు చేరుస్తుంది" అని మోదీ పేర్కొన్నారు. తన ప్రసంగంలో మోదీ పద్మ అవార్డులను ప్రస్తావిస్తూ.. తాజాగా ఈ పురస్కారాలను పొందినవారంతా అట్టడుగుస్థాయిలో గొప్ప పనులు సాధించేందుకు ప్రచారానికి దూరంగా ఉంటున్నవారేనని వెల్లడించారు.



రిపబ్లిక్ డే ప్రదర్శనలో 20 బృందాలు పాల్గొంటే వాటిలో 11 మహిళలవేనంటూ ప్రస్తుతించారు. కొంతమంది వ్యక్తులు తమ మరణాంతరం కూడా సమాజం పట్ల బాధ్యతలను పూర్తి చేస్తున్నారంటూ అవయవదాతల దాతృత్వాన్ని ప్రధాని మోదీ శ్లాఘించారు.

# దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో తీవ్ర భద్రతా ఉల్లంఘన



దిల్లీ: జనవరి 29 (తరణం బ్యూరో)దేశ రాజధాని దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో తీవ్రమైన భద్రతా ఉల్లంఘన చోటుచేసుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ వ్యక్తి ఎయిర్‌పోర్ట్ గోడదూకి రన్‌వేపైకి ప్రవేశించాడుగణతంత్ర దినోత్సవం మరునాడు ఈనెల 27న రాత్రి 11.30 గంటలకు ఈ ఘటన జరిగినట్లు సమాచారం. దీంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నాయి. ఈ ఘటనకు సంబంధించి ఒకరిని సస్పెండ్ చేసినట్లు ఎయిర్‌పోర్ట్ భద్రతను పర్యవేక్షిస్తున్న సీఐఎస్ఎఫ్ పేర్కొంది. "మద్యం మత్తులో ఉన్న అగంతకుడు గోడ దూకి రన్‌వై పైకి చేరుకున్నాడు. ఎయిర్ ఇండియా పైలట్ తొలుత ఆ వ్యక్తిని గమనించి వెంటనే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ కి సమాచారం అందించాడు. దీంతో సీఐఎస్ఎఫ్ బలగాలు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నాయి. దుండగుడిని హరియాణాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. అనంతరం అతడిని దిల్లీ పోలీసులకు అప్పగించారు. అత్యంత ప్రముఖులు ప్రయాణం సాగించే అంతర్జాతీయ విమానాశ్రయం కావడంతో సీఐఎస్ఎఫ్ ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుంది. విచారణ చేపట్టి ఆరోజు విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న హెడ్‌కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసింది. రిపబ్లిక్ డే ఉత్సవాల నేపథ్యంలో అత్యంత పొగమంచు, శీతల వాతావరణ మధ్య విధ్వంసక చర్యలను అరికట్టడానికి భద్రతా తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో ఈ ఘటన చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది" అని ఓ పోలీసు ఉన్నతాధికారి తెలిపారు. ఇక గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం జరిగే బీటింగ్ రీట్రీట్‌తో ముగుస్తాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తదితరులు వీక్షించనున్నారు. త్రివిధ దళాలు ఇవ్వనున్న సంగీత బ్యాండ్ ప్రధాన ఆకర్షణగా ఉండనుంది.

# వైఎస్సార్‌సీపీ రెబల్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై స్పీకర్ విచారణ



విజయవాడ: జనవరి 29 (తరణం బ్యూరో)వైఎస్సార్‌సీపీ రెబల్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అనర్హత పిటిషన్‌లపై ఏపీ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం సోమవారం విచారణ చేపట్టారు. పార్టీ ఫిరాయింపు పిటీషన్‌పై ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అసెంబ్లీలో విచారణకు హాజరయ్యారు.పార్టీ ఫిరాయింపుపై నలుగురు ఎమ్మెల్యేలు స్పీకర్‌కు వివరణ ఇవ్వనున్నారు.స్పీకర్ ఎదుట విచారణ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రెబల్ ఎమ్మెల్యేలు మెమో దాఖలు చేయనున్నారు. న్యాయ నిపుణులతో సంప్రదించేందుకు, పేపర్, వీడియో క్లిప్పింగుల జన్యూనిటీ నిర్ధారణకు సమయం అవసరమని భావించిన ఎమ్మెల్యేలు.. పిటిషన్ దాఖలు తర్వాత రిప్లైకి 30 రోజుల సమయం కావాలని కోరనునట్లు తెలుస్తోంది. సహజ న్యాయ సూత్రాల ప్రకారం వెసులుబాటు కల్పించాలని కోరనున్నట్లు సమాచారం.ఫిరాయింపు ఎమ్మెల్యేల కొత్త సాకులుస్పీకర్‌తో విచారణ సందర్భంగా ఫిరాయింపు ఎమ్మెల్యేలు అర్జంటుగా కొత్త సాకులు చెబుతున్నారు. తనకు కోవిడ్ వచ్చిందని.. అనారోగ్యంతో బాధపడుతున్నట్లు ఉండవల్లి శ్రీదేవి చెప్పారు. ఇంకా సెలైన్ పెట్టుకుంటూనే ఉన్నానన్నారు. కోవిడ్ తగ్గే దాకా సమాధానం ఇవ్వడానికి సమయం కావాలని స్పీకర్‌ను కోరారు. మరోవైపు తను నోటీసులిచ్చిన 2 వారాల్లోనే సమాధానం ఇవ్వమంటున్నారని ఆనం రాంనారాయణ రెడ్డి అన్నారు. తాను క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినట్లు ఆధారాలు ఉన్నాయా? అని ప్రశ్నించారు.ఇక తన అనారోగ్యంపై వైద్యుల నివేదికిచ్చినా స్పీకర్ పట్టించుకోలేదని మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. స్పీకర్‌ను కలిసి మళ్లీ సమయం కోరతానని చెప్పారు. విప్ ఉల్లంఘించామనడానికి ఉన్న ఆధారాలేమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విప్ ఉల్లంఘించామని ఎలా నిర్ధారించారన్నారు. రహస్య ఓటింగ్‌లో విప్ ఉల్లంఘించారని ఎలా చెబుతారని ప్రశ్నించారు.కాగా నేడు వ్యక్తిగత విచారణకు హాజరవ్వాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు స్పీకర్ తమ్మినేని సీతారాం నోటీసులు జారీ చేసిన సంగతి విదితమే. ఎమ్మెల్యేలను స్పీకర్ తమ్మినేని వ్యక్తిగతంగా విచారిస్తుండగా.. ఎమ్మెల్సీలను శాసనమండలి ఛైర్మన్ విచారించనున్నారు. వైఎస్సార్‌సీపీ బహిష్కృత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు ముగ్గురు టీడీపీ రెబల్ ఎమ్మెల్యేలు కూడా విచారణకు హాజరుకానున్నారు. అయితే గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే మద్దాలి గిరి ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ, టీడీపీ రెబల్ ఎమ్మెల్యేలు ఏపీ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం ముందు హాజరు కావడంపై ఉత్కంఠ నెలకొంది.

# ఇప్పుడు స్పందించకపోతే.. ప్రజలు ఎప్పటికీ క్షమించరు:

**రాహుల్ గాంధీ**

కోల్‌కతా: జనవరి 29 (తరణం బ్యూరో)దేశవ్యాప్తంగా విద్వేషం, హింసను



వ్యాప్తి చేస్తోందంటూ భాజపా ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు.పేదలు, యువత ప్రయోజనాలను విస్మరించి బడా సంస్థల కోసమే పనిచేస్తున్నట్లు ఆరోపించారు. 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో భాగంగా పశ్చిమ బెంగాల్‌లోని సిలీగుడీలో రాహుల్ ప్రసంగించారు. విద్వేషాగ్నిలకు బదులు.. ప్రేమ, న్యాయాన్ని పంచేందుకు కృషి చేయాలన్నారు.స్వాతంత్ర్య సంగ్రామంలో సైద్ధాంతిక పోరాటానికి బెంగాల్ నాయకత్వం వహించిందని రాహుల్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు, ఐక్యతను పెంపొందించేందుకు, విద్వేషాన్ని రూపుమాపేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు స్పందించకపోతే.. ప్రజలు ఎప్పటికీ క్షమించరని వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికలకు స్థానికంగా సీట్ల సర్దుబాటుపై అధికార టీఎంసీతో కాంగ్రెస్ పార్టీకి విభేదాలు నెలకొన్న వేళ.. రెండు రోజుల విరామం తర్వాత రాహుల్ యాత్ర ఆదివారం పునఃప్రారంభమైంది.రాహుల్ గాంధీ డూప్ వివరాలు బయటపెడతా: అస్సాం సీఎంతెలంగాణలో త్వరలోనే కులగణన చేపట్టనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై రాహుల్ గాంధీ స్పందించారు. న్యాయానికి ఇది తొలి మెట్టు అని ట్వీట్ చేశారు. "ఏదైనా సమాజ ఆర్థిక, సామాజిక పరిస్థితులు తెలియకుండా.. సరైన పథకాల రూపకల్పన అసాధ్యం. సమాజంలోని ప్రతి వర్గానికి సమానమైన భాగస్వామ్యం కల్పించేందుకు కుల గణన ఒక్కటే మార్గం. సీఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు.

# బీజేపీతో కలిసి నితీష్ కొత్త ప్రభుత్వం..

### . 24 గంటల్లోనే కీలక నిర్ణయం

పట్నా: జనవరి 29 (తరణం బ్యూరో) బిహార్‌లో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. జేడీ(యూ), ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలతో కూడిన మహాఘట్‌బంధన్ సర్కారుకు గుడ్‌బై చెప్పిన సీఎం నితీష్ కుమార్ ఎన్డీఏలో చేరిన విషయం తెలిసిందే.బీజేపీతో చేతులు కలిపి తొమ్మిదోసారి బిహార్ సీఎంగా అవతరించారు. తాజాగా కొత్త ప్రభుత్వం కొలువు దీరిన మరుసటి రోజే ప్రతిపక్షాలపై చర్యలను ప్రారంభించింది ఎన్డీయే సర్కార్.ఆర్జేడీ నేత, బిహార్ అసెంబ్లీ స్పీకర్ అవధ్ బిహారీ చౌదరిని తన పదవి నుంచి తొలగించాలంటూ అసెంబ్లీ సెక్రటరికీ బీజేపీ, ఆర్జేడీ ఎమ్మెల్యేలు అవిశ్వాస తీర్మానం నోటీసులు అందించారు. బీజేపీ నేతలు నంద కిషోర్ యాదవ్, తార్కిషోర్ ప్రసాద్(మాజీ డిప్యూటీ సీఎం), హిందుస్తానీ అవామ్ మోర్చా అధినేత, మాజీ సీఎం జితన్ రామ్ మాంఝీ, జేడీయూకు చెందిన వినయ్ కుమార్ చౌదరి, రత్నేష్ సదా, ఎన్డీయే కూటమికి చెందిన ఇతర ఎమ్మెల్యేలు స్పీకర్ అవధ్ బిహారీ చౌదరిని తొలగించాలంటూ నోటీసులు ఇచ్చారు. కాగా బిహార్ సీఎం నితీష్ కుమార్ హామాఘట్ బంధన్ సంకీర్ణం నుంచి తప్పుకొని మరోసారి బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ గూటికి చేరారు. ఆదివారం ఉదయం సీఎం పదవికి రాజీనామా చేసి.. సాయంత్రానికల్లా బీజేపీ మద్దతుతో మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేశారు. దీంతో 72 ఏళ్ల నితీష్ బిహార్ ముఖ్యమంత్రిగా రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి పగ్గాలు చేపట్టారు. బీజేపీ నుంచి ఇద్దరు (సామ్రాట్ చౌదరి విజయ్ కుమార్ సిన్హా) ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.నితీశ్ చర్యపై కాంగ్రెస్‌తో పాటు విపక్ష ఇండియా కూటమిలోని ఆర్జేడీ, డీఎంకే, జేఎంఎం, ఆప్ తదితర పార్టీలు మండిపడ్డాయి. బిహార్ ప్రజలే ఆయనకు బుద్ధి చెబుతారన్నాయి. భాగస్వాములను మోసగించడంలో సిద్ధహస్తుడైన ఆయన మరోసారి ఊసరవెల్లి నైజాన్ని చాటుకున్నారంటూ కాంగ్రెస్ దుయ్యబట్టింది. నితీశ్ వంటి ఆయారాం, గయారాంల నిష్క్రమణతో ఇండియా కూటమికి నష్టమేమీ లేదని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు.అధికారమే పరమావధి020లో ఏర్పాటైన ప్రస్తుత బిహార్ అసెంబ్లీ పదవీకాలంలో నితీశ్ సారథ్యంలో ఇది



ఏకంగా మూడో ప్రభుత్వం కావడం విశేషం! అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం బీజేపీ మద్దతుతో నితీశ్ సీఎం అయ్యారు. జేడీ(యూ)లో చీలికకు బీజేపీ కుట్ర చేస్తోందంటూ 2022లో ఆ ప్రభుత్వాన్ని కుప్పకూల్చి ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి మహాఘట్‌బంధన్ సర్కారును ఏర్పాటు చేశారు.18 నెలలకే దాన్నీ పడదోసి తాజాగా మరోసారి ఎన్డీఏతో జట్టు కట్టి మళ్లీ సీఎంగా పీఠమెక్కారు. మొత్తమ్మీద కూటములు మారడం నితీశ్‌కు ఇది ఐదోసారి. ఆయన తొలిసారిగా 2000లో బిహార్ సీఎం పదవి చేపట్టారు. 2013లో ఎన్డీఏతో 17 ఏళ్ల బంధాన్ని తెంచుకుని కాంగ్రెస్, సీపీఐ మద్దతుతో ప్రభుత్వాన్ని నిలబెట్టుకున్నారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో జేడీ(యూ) ఘోర ఓటమికి బాధ్యత వహిస్తూ సీఎం పదవి నుంచి నితీశ్ కుమార్ తప్పుకున్నారు. కానీ 2015లో ఆర్జేడీ, కాంగ్రెస్‌తోకలిసి పోటీ చేసి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. 2017లో తిరిగి ఎన్డీఏ గూటికి చేరి 2022 దాకా అందులో కొనసాగారు.

# జగన్ వల్లఏపీ 30 ఏళ్ల అభివృద్ధి వెనకకు మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి



కడప జనవరి 29 (తరణం విలేకరి)కేవలం ఒక ఛాన్స్ ఇవ్వండి అని అడిగిన జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రాన్ని 30 సంవత్సరాల అభివృద్ధిని వెనకకి తీసుకొని వెళ్లడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి అన్నారు. కడపలో కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీరశివరెడ్డి ఆదివారం విలేకరుల సమావేశంనిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రం ఎంత అద్వాన్న స్థితిలో ఉంది అందరికి తెలుసు అని అన్నారు సమావేశంలో టిడిపి పోలిట్ బ్యూరో ఆర్ శ్రీనివాసరెడ్డిపొద్దుటూరు టిడిపిఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి టిడిపి నేతలు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేద ప్రజలకు ఓ వరం.

## వైసీపీ నియోజకవర్గం ఇంచార్జి నిస్సార్ అహ్మద్.

మదనపల్లె జనవరి 29, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : సీఎం సహాయ నిధి పేద ప్రజలకు ఓ వరమని వైసీపీ మదనపల్లె నియోజకవర్గం ఇంచార్జి నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం సొసైటీ కాలనీలోని వైఎస్ఆర్సిపి కార్యాలయం లో లబ్ధిదారులకు రూ.17,60,000 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి హాజరయ్యారు. వారి చేతుల మీదుగా మదనపల్లి మండలానికి చెందిన ఐదుగురు, నిమ్మనపల్లి మండలానికి చెందిన ఒకరికి సీఎం సహాయనిధి చెక్కులను ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత నిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యశ్రీ పరిధిలోకి 3000 జబ్బులను తీసుకొచ్చారని, ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందిస్తూ అండగా నిలబడ్డారన్నారు. సీఎం జగన్ ఓ మహావృక్షం లాంటి వారని ఆ వృక్షం పచ్చగా ఉంటే పదిమందికి నీడనిస్తోందన్నారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పరితపిస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ ప్రజా రంజకమైన పాలన అందిస్తూ రాష్ట్ర ప్రజల జీవితాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెలుగులు నింపుతున్నారని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి, వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి, సీటీఎం సర్పంచ్ ఆనంద పార్థ సారధి, జెసిఎస్ ఇన్చార్జులు అనంత మునిశేఖర్, రామ్మోహన్ రెడ్డి,



కౌన్సిలర్లు బిఎ ఖాజా, రామిశెట్టి శివయ్య, కరీముల్లా, ఎం.వి.రమణ, ఈశ్వర్ నాయక్, రేణుకమ్మ, ఎస్.వి.రమణ, వైసిపి నాయకులు వెలుగు చంద్ర, సలీం, సుధాకర్ లు పాల్గొన్నారు.

# చిన్నచౌక్ పోలీసు అధికారులు వాహనాల తనిఖీ



కడప జనవరి 29 (తరణం క్రైమ్ రిపోర్టర్)కడప చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై లు రవి కుమార్, మహమ్మద్ రఫీల వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆదివారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక సిబ్బందితో కలిసి వాహన తనిఖీలను చేపట్టారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపే వారికి జరిమానాలు విధించారు. ప్రతి ఒక్కరూ సరైన వాహన ద్రవపత్రాలు కలిగి ఉండాలన్నారు.

# మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చెంబకూరు లో మెగా హెల్త్ క్యాంపు.

## అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి.

మదనపల్లి జనవరి 29, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో చెంబకూరు నందు స్వర్గీయ హుల్లూరు కృష్ణ మూర్తి జ్ఞాపకార్థం మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తెలిపారు. ఆదివారం జరిగిన ఈ మెగా హెల్త్ క్యాంపు కు బెంగళూరు మహావీర్ జైన్ హాస్పిటల్ నుండి కంటి స్క్రీనింగ్, నెఫ్రాలజీ, జనరల్ మెడిసిన్, దయాబెటిక్ ఫుట్ విభాగాలను సంబంధించిన డాక్టర్లు పాల్గొనడం జరిగింది. ఈ శిబిరం లో మొత్తం 475 మందికి స్క్రీనింగ్ చేయగా అందులో 65 క్యాటరాక్ట్ సర్జరీల కోసం ఎంపిక చేయబడ్డారని వెల్లడించారు. అలాగే 20 మంది దయాబెటిక్ ఫుట్ కు , 39 మంది నెఫ్రోలాజీకి రెఫరల్ చేయగా, బ్లడ్ షుగర్ మరియు జనరల్ మెడిసిన్ కు సంబంధించిన 120 మంది కి వైద్య సేవలు అందించడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ శిబిరంలో లయన్ సభ్యులు, వివిధ ఆసుపత్రుల వైద్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి మాట్లాడుతూ చెంబకూరు నందు మెగా హెల్త్ క్యాంపు జయప్రదం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ క్లబ్ గ్రామీణ మరియు పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ తో పాటు అందత్వ నిరవాణ కోసం ఎల్లప్పుడు ముందుంటుందని ప్రకటించారు. భవిష్యత్తు లోను ఇలాంటి క్యాంపు లు మరిన్ని చేయడానికి ముందుకు వస్తామన్నారు. ఈ కార్యక్రమం లో లయన్ కంటి ఆసుపత్రి చైర్మన్ భాస్కర్ నాయుడు, పిఆర్ఓ లయన్ గౌతమ్ రెడ్డి, కంటి వైద్యులు డాక్టర్ టి. నివేదిత, డాక్టర్ రేవతి, డాక్టర్




హుల్లూరి హరి, డాక్టర్ తేజశ్వని, డాక్టర్ సురేష్, డాక్టర్ వినయ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అంకాలమ్మ ఆలయ నిర్మాణానికి 30,000 విరాళం ఇచ్చిన గాలివీటి విజయసాగర్ రెడ్డి



సిద్ధవటం జనవరి 29(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం మండలం మాధవరం 1 గ్రామంలో వెలసిన శ్రీ అంకాలమ్మ దేవాలయ నిర్మాణానికి రాజంపేట నియోజకవర్గ వైసీపీ నేత గాలివీటి విజయసాగర్ రెడ్డి( మదన్ రెడ్డి) ఆలయ నిర్మాణానికి 30,000 రూపాయలు విరాళాన్ని గుడి నిర్మాతలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దేవాలయాలో ప్రజలు ఆధ్యాత్మిక భావాలను పెంపొందించి నైతిక ప్రవర్తనను మెరుగు పరుస్తాయని ,మానవ సంబంధాలను దైవిక చింతనను పెంచుతాయని అన్నారు.30,000 రూపాయల విరాళాన్ని ప్రకటించడం వల్ల నిర్వాకులు చాలా సంతోషం వ్యక్తం చేశారు.

# మహిళా సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

## ..బొడ్డేడ మురళి,కర్రి మల్లేశ్వరరావు వెల్లడి



అనకాపల్లి జనవరి 29 (తరణం విలేకరి) స్థానిక గవరపాలెం 80వ వార్డులో అనకాపల్లి జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బొడ్డేడ మురళి,వాణిజ్య అధికార ప్రతినిధి కర్రి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని పోలింగ్ బూత్ నెంబర్ 232 లో కర్రీవారివీధి ఏరియాలో చంద్రబాబు నాయుడు ప్రకటించిన 6 గ్యారంటీలను మహిళలకు మురళి వివరించారు.ప్రతి పేదవాడిని సంపన్నులు చెయ్యడం చంద్రబాబు లక్ష్యమని,మహిళా సంక్షేమ సారధిగా ఆనాడే మహిళలకు డ్వాక్రా గ్రూపులు పెట్టి మహిళలలో ఎంతో చైతన్యం కలిగేలా చేసిన వ్యక్తి చంద్రబాబు అని ఆనాడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఉన్నప్పుడు కట్టెల పొయ్యి మీద అన్నం వండుకున్న సమయంలో తమ అక్క చెల్లెమ్మలు సంతోషంగా ఉండాలని ఆనాడు దీపం పథకం ద్వారా తెల్లరేషన్ కార్డు కలిగిన డ్వాక్రా మహిళలందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లను అందించిన మహానీయుడు చంద్రబాబు అని గుర్తుచేస్తూ..రేపు ప్రభుత్వం వచ్చిన తర్వాత తమ అక్క చెల్లెమ్మలు జిల్లాలో ఎక్కడికి వెళ్లినా ఆర్టీసీ బస్సులో ప్రయాణం పూర్తిగా ఉచితమని మురళి అన్నారు.ఇప్పుడు మన ఆంధ్రప్రదేశ్లో యువతను దృష్టిలో ఉంచుకొని తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు కల్పించగలిగే దమ్మున్న నాయకుడు చంద్రబాబు అని ప్రతి నిరుద్యోగికి నిరుద్యోగ భృతి ఇచ్చేది కూడా తెలుగుదేశం ప్రభుత్వమే అని మురళి గుర్తు చేశారు.ప్రతి రైతు కళ్ళల్లో ఆనందం నింపడానికి రైతు భరోసా రెట్టింపు చేసి రైతు స్థాయిని పెంచే నాయకుడు కూడా చంద్రబాబు అని ప్రతి ఇంటికి కుళాయి కలెక్షన్లు ఇచ్చే బాధ్యత చంద్రబాబుది అని మురళి అన్నారు.ఆయనకు సంపద సృష్టించడం తెలుసు చంద్రబాబు ప్రకటించిన సంక్షేమ పథకాలు హామీ 100% అమలు చేసే ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని మురళి అన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ ఏజెంట్లు కర్రి బలరాం కర్రీ కళ్యాణ్ కర్రీ సన్యాసి అప్పారావు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# జి సి జి టి ఎ ఎగ్జిక్యూటివ్ సమావేశం లొ పలుతీర్మాలు




(విశాఖపట్నం.జనవరి29, తరణం ప్రతినిధి)స్థానిక డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జి సీ జి టీ ఏ సంఘం యొక్క రాష్ట్ర స్థాయి ఎగ్జిక్యూటివ్ సమావేశం జరిగింది,అందరికీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా రీడిజిగ్నేషన్, తదుపరి సి.ఎ.యస్ ఇంప్లిమెంటేషన్,అధ్యాపక మిత్రులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సుదీర్ఘమైన చర్చ జరిగింది,చర్చి జరిగిన సమస్యలన్నీటిని పరిష్కారం కోసం రాష్ట్ర నాయకత్వం గౌరవ కమిషనర్ కి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం రాష్ట్ర నాయకత్వం కృషి చేస్తుందని రాష్ట్ర నాయకులు తెలియజేశారు.ఈ సమావేశంలో సంఘ ప్రముఖులైన జే. రామమూర్తి,ఏ.ఆర్.చంద్రశేఖర్,మాజీ అధ్యక్షులు రాజగోపాల్ బాబు,నాయకులు టి.రామచంద్రారెడ్డి తో పాటు రాష్ట్ర జి సీ జి టీ ఏ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస రెడ్డి,రాష్ట్ర సంఘ అధ్యక్షులు టి. నరసింహులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి అధ్యక్షులు, కార్యదర్శులు రాష్ట్రస్థాయి బాధ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.అతిథ్యం ఇచ్చిన విశాఖపట్టణం జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు,డాక్టర్ సి.హెచ్. విష్ణు మూర్తి,డాక్టర్ పి.గోపాల నాయుడు,కార్యవర్గ సభ్యులకు రాష్ట్రస్థాయి సంఘ సభ్యులు అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.

# వాల్మీకిసంఘం ఆంధ్రప్రదేశ్ నూతన కార్యాలయం ప్రారంభం.

## వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులు.

మదనపల్లి జనవరి 29, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం నందు వాల్మీకి సంఘం మదనపల్లి నియోజకవర్గ కార్యాలయాన్ని వాల్మీకి కుటుంబ సభ్యులతో కలసివాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదివారం అయన మాట్లాడుతూ వాల్మీకుల ప్రధాన డిమాండ్ ఎస్టీ పునరుద్ధరణ కోసం అందరితో సమన్వయం చేసుకోని, జాతిని చైతన్య పర్చుతూ ముందుకు సాగుతామని చెప్పారు. వాల్మీకుల విద్య, వైద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, సామాజిక, చైతన్యం మరియు అభివృద్ధి కోసం ప్రజల మధ్యలో ఉంటూ వాల్మీకుల అభ్యున్నతికి కృషి కార్యక్రమలు కొనసాగించడానికి అందుబాటులో ఉండే విదంగా కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వాల్మీకుల సమస్యల పరిష్కారానికి వాల్మీకి సంఘం ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు. ఇకపై వాల్మీకి సంఘం ఉచిత సర్టిఫికెట్లను కార్యా లయంలో పొంద వచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యాలయం లో నాయకులు సద్దల జయ సింహ, వరుసల మంజునాథ్, భగ్గిరి దేవా, కలిచర్ల



నరసింహులు, బొంత సోమశేఖర్, సాకే శ్రీనివాసులు, బొంత రామకృష్ణ, అరవ నిర్మలమ్మ, ప్రభాకర్, శివారిపల్లి నరసింహులు, రెడ్డెమ్మ, రామప్ప, శ్యామలమ్మ, పార్వతమ్మ లు పాల్గొన్నారు.

30.01_Thur-Tharanam 1-8.qxd 1/29/2024 7:14 PM Page 3



# అనాథ పిల్లలకు "బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ"పౌష్టికాహారం పంపిణీ

(అనకాపల్లి.జనవరి29, తరణం (ప్రతినిధి)స్థానిక రాజ మహేంద్ర వరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ ఆర్ టి విభాగంలో మరియు కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ హెచ్.ఐ.వి పాజిటివ్ పిల్లల కొరకు ప్రతి నెల నిర్వహిస్తున్న పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈనెల ఏర్పాటుచేసిన కార్యక్రమాని ఉద్దేశించి సంస్థ కార్యదర్శి తాతపూడి జయశ్రీ మాట్లాడుతూ బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఈనెల రాజమహేంద్రవరం ఏఆర్టి విభాగంలో మరియు కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన అనాథ పేద పిల్లల పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాలకు జొన్న కుట్టి బేబీ మరియు రాజమహేంద్రవరం కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కోలమూరి కోటి బాబు ఆర్థిక సహాయం చేశారని ఆమె పేర్కొన్నారు, మరింత మంది దాతలు వీరిని స్ఫూర్తిగా చేసుకుని ఈ కార్యక్రమానికి విరాళాలు అందించాలని పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకలను తమ కుటుంబ సభ్యులతో బంధువులతో స్నేహితులతో కలిసి ఇటువంటి వారి మధ్య జరుపుకొని వీరికి సహాయం చేయాలని తద్వారా ఈ పేద పిల్లలకు తగిన పౌష్టికాహారం అందించేవారు అవుతారని వారు పిలుపునిచ్చారు,పౌష్టికాహార లో భాగంగా పిల్లలకు గోధుమ పిండి బెల్లం సేమియా సెనగలు ఉప్మా రవ్వ వంటి తదితర ఆహార పదార్థాలను ఆమె సమస్త ప్రతినిధులతో కలిసి పిల్లలకు పంపిణీ చేయడం జరిగింది,అనంతరం ఆమె మాట్లాడుతూ వారిలో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించాలనే



ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తద్వారా ఎయిడ్స్ బారిన పడిన పిల్లలు ఎయిడ్స్ వ్యాధిని కొంతవరకు ఎదుర్కోగలుగుతారని ఆమె అభిప్రాయపడ్డారు,ఈ కార్యక్రమంలో సమస్త ప్రతినిధులు సిహెచ్ ప్రదీప్ కుమార్ మరియు వై ఆర్ జి చైల్డ్ కేర్ ఫెసిలిటేటర్స్ సోమరాజు పద్మ భారతి స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా రెడ్ క్రాస్, బ్రాండిక్స్ సంస్థల ఆధ్వర్యంలో 12వ రక్తదాన శిబిరం

### పది రక్తదాన శిబిరాల ద్వారా 180 మంది రక్తదానం



(అనకాపల్లి.జనవరి29, తరణం ప్రతినిధి)బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఏసీ) వారి బ్రాండిక్స్ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఆదివారం నాడు 12వ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరంలో 15 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు,ఈ సందర్భంగా దొరస్వామి మాట్లాడుతూ ఇప్పటి వరకూ నిర్వహించిన 12 శిబిరాల ద్వారా మొత్తం 180 మంది దాతలు రక్తదానం చేసారని, వారందరికి హృదయ పూర్వక అభినందనలు తెలియజేసారు. ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి తాను రక్తదానం చేస్తానని అన్నారు.శిబిరంలో మహిళలు కూడా ముందుకొచ్చి రక్తదానం చేయడం విశేషమని చెప్పారు. నేడు రక్త నిల్వల కొరత ఉన్న దృష్ట్యా ఆరోగ్యంగా ఉన్న 18 నుంచి 60 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరు రక్తదానం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ఒకసారి రక్తం ఇచ్చిన తర్వాత మూడు నెలల తర్వాత రక్తాన్ని రెండవసారి ఇవ్వొచ్చని చెప్పారు.రక్తదానం ప్రాణ దానంతో సమానమని, అన్ని దానాల్లో కంటే మిన్న అయిన రక్తదానం స్వచ్ఛందంగా చేయడం అందరి బాధ్యత అని దొరస్వామి అన్నారు.ఈ శిబిరాలను క్రమం తప్పకుండా నిర్వహించి దాతలనుంచి రక్తం సేకరించడంతో పాటు రక్తదానం ఆవశ్యకతపై విస్తృత అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,బ్రాండిక్స్ ఇండియా సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

# వై కాపాను ఓడించేందుకు ప్రజల సిద్ధం...

### మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు





నెల్లూరు జనవరి 29(తరణం బ్యూరో )వైకాపాను ఓడించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని, ఎన్నికలు రాకముందే యుద్ధ రంగం నుండి జగన్ పారిపోయారని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.నెల్లూరు నగరంలోని వేణుగోపాల స్వామి కళాశాల మైదానంలో నిర్వహించిన రా కదలిరా బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నెల్లూరు సమీపంలోని వేణుగోపాల స్వామి కళాశాల మైదానంలో టిడిపి అద్వర్యంలో రా కదలి రా బహిరంగ సభను ఏర్పాటు చేశారు.ఈ సభకు హాజరైన టిడిపి అధినేత చంద్రబాబుకు మాజీ మంత్రులు నారాయణ,సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి,కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు పాశిం సునీల్ కుమార్,కురుగొండ్ల రామక్రిష్ణ, నాయకులు అబ్దుల్ అజీజ్,వెంకట రమణా రెడ్డి,పనబాక క్రిష్ణయ్య,కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...సీఎం జగన్ విశాఖలో సిద్దం పేరుతో బహిరంగ సభ నిర్వహించారని,కానీ వైకాపాను ఓడించడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు.సీఎంను ఇంటికి పంపడానికి తెలుగు తమ్ముళ్ళు,అన్నదాతలు సిద్దంగా ఉన్నారని తెలిపారు.అయిదేళ్ళ పాలనలో అందరూ బాదితులే..జగన్ రెడ్డి పాలనలో నేను బాధ్నితడేనన్నారు.అక్రమాలను ప్రశ్నించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిపై వేధింపులకు పాల్పడ్డారని చంద్రబాబు విమర్శించారు. రా కదలి రా సభకు ప్రజలు విరివిగా తరలి వచ్చి విజయవంతం చేశారు.

# బలిజుల పక్క గృహాల కోసం కేటాయించిన స్థలం కబ్జాకు యత్నం.

### అడ్డుకున్న లబ్ధిదారులు, కోర్టు పరిధిలో వుందని బోర్డు ఏర్పాటు.

మదనపల్లి జనవరి 29, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :కోర్టు పరిధిలో ఉన్న బలిజల పక్క గృహాల కోసం కేటాయించిన స్థలాన్ని ఆక్రమించడానికి కొంతమంది వ్యక్తులు చేసే ప్రయత్నాన్ని అధికారుల ఆదేశాలతో బోర్డు నాటి అడ్డుకోవడం జరుగు తోందని రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడ ప్రసాద్ కుమార్ రాయల్ పేర్కొన్నారు. సోమవార రాయల్ యూత్ సొసైటీ ఆద్వర్యంలో బలిజ సంఘం నాయకులు వివాదస్పద స్థలంలో బోర్డు లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అల్ ఇండియా ప్రధాన కార్యదర్శి, రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు ప్రసాద్ రాయల్ మాట్లాడుతూ సర్వే నంబర్ 552 లో 8, 9 లెటర్ లో 3 ఎకరాల 60 సెంట్ల స్థలాన్ని బలిజలు కొనుగోలు చేసి ప్రభుత్వం నుండి పట్టాలు పొందడం జరిగిందని వెల్లడించారు. అయితే కొంత మంది వ్యక్తులు అ స్థలాన్ని కబ్జా ప్రయత్నాలలో భాగంగా తమకు కూడా హక్కు వుందని రావడంతో కోర్టును ఆశ్రయించడం జరిగిందని వివరించారు. స్థలం ఖాళీగా వుండటంతో భూ కబ్జాదారులు ఆక్రమించడానికి ప్రయత్నాలు చేస్తూ అసలైన లబ్ధిదారు లతో వాగ్వాదానికి దిగడంతో రాయల్ యూత్ సొసైటీ ఆద్వర్యంలో బలిజ సంఘం నాయకులు అధికారులను ఆశ్రయించడం జరిగిందని తెలిపారు. ఆర్డీఓ, తహసీల్దారు సూచనల మేరకు వివాదాస్పద స్థలంలో బోర్డు ఏర్పాటు చేయడం జరుగుతోందని, కోర్టు పరిధిలో వున్న స్థలాన్ని కొనుగోలు చేసిన వారిపై





చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకర రామచంద్ర, బి. నారాయణ, ఎస్ రెడ్డెమ్మ, బండారు రమణ, శ్రీధర్, రమణమ్మ, పార్వతమ్మ, శ్రీదేవి, నీలావతి, ఈశ్వరమ్మ, చంద్ర కళ, హేమలత, శ్రీ రామచంద్ర, వై. రమణ లు పాల్గొన్నారు.

# ప్రాక్టికల్స్ పేరుతో జరిగే అక్రమాలపై చర్యలుతీసుకోవాలి

### -కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలపై అధికారులకు పిర్యాదు.
### -పిడియస్ యు జిల్లాకార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్.




కడప , చిన్న చౌక్, జనవరి -29-(తరణం విలేఖరి)- కడప,అన్నమయ్య జిల్లాలలో ప్రాక్టికల్స్ పేరుతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులనుండి డబ్బులు వసూలుచేస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై విచారణజరిపి చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడియస్ యు) జిల్లాకార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ ఆరోపించారు.ఆదివారం నగరంలోని రాయలసీమ పి డి ఎస్ యు ప్రాంతీయ కార్యాలయంలో మాట్లాడుతూ ఇంటర్ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 5వ తేదీనుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో కడప,అన్నమ్మయ్య జిల్లాలలో ప్రధానంగా బద్వేల్,పోరుమామిళ్ల, మైదుకూరు, జమ్మలమడుగు, మదనపల్లి, పీలేరు, విద్యార్థులనుంచి డబ్బులు వసూలుచేస్తున్నారని,విద్యార్థులకు మాయమాటలు చెబుతూ ప్రాక్టికల్స్ చేసేసమయంలో ఇతర కళాశాలలోనుంచి ఇక్కడికి లెక్చరర్స్ వస్తారు కాబట్టి వారికి డబ్బులు ఇవ్వాలి మీకు అధికంగా మార్కులు వేస్తారు అనిచెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారని ఒక్కొక్క విద్యార్థి నుంచి 1500 నుండి 2000 వేల రూపాయలు వరకు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు. డబ్బులు ఇవ్వనటువంటి విద్యార్థులను మానసికంగా, నైతికంగా ఒత్తిడికి గురిచేస్తున్నారని,ప్రాక్టికల్స్ పేరుతో విద్యార్థుల నుంచి డబ్బులు వసూలుచేసే కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై విచారణజరిపి చర్యలు తీసుకోవాలని ఇంటర్ అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు నగరకార్యదర్శి గణేష్,పిడియస్ యు నగరనాయకుడు సందీప్, అన్నమయ్యజిల్లా పిడియస్ యు నాయకులు సంతోష్,సాయి,పవన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీలేరు రా కదలిరా సభ గ్రాండ్ సక్సెస్.

### సభకు తరలివచ్చిన జనసంద్రాన్ని చూసి వైకాపాకు గుబులు.
### టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్.




మదనపల్లె జనవరి 29, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అన్నమయ్య జిల్లా, పీలేరులో శనివారం జరిగిన రా కదలి రా బహిరంగ సభ విజయవంతం కావడంతో అధికార వైకాపా నాయకుల్లో గుబులు మొదలైందని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం నిమ్మనపల్లి సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీలేరు సభకు తరలివచ్చిన జనాన్ని చూసి వైసీపీ నాయకుల్లో ఓటమి భయం మొదలైందన్నారు. జగనన్న వదిలిన బాణం షర్మిలమ్మ యూటర్న్ తీసుకుని జగన్ కే తగులుతోందని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో నిర్వహిస్తున్న సిద్ధం కార్యక్రమంలో తాను చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక పోతున్నారన్నారు. ముఖ్యమంత్రి మూడు రాజధానులు ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. ఇంట్లో సొంత చెల్లికి,తల్లికి న్యాయం చేయలేని వారు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఏ విధంగా న్యాయం చేస్తారని ప్రశ్నించారు. షర్మిల ఆంధ్ర రాకతో జగన్ గుండెల్లో రైలు పరిగెడుతున్నాయని, తల్లి విజయమ్మతో దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రైతుల సబ్సిడీ నిలిపివేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, చరిత్ర హీనులుగా మిగిలి పోతాడని విమర్శించారు. ప్రజల్లో మార్పు మొదలైందని రాష్ట్రంలో త్వరలో జరగబోవు శాసనసభ ఎన్నికల్లో టిడిపి ప్రభంజనం సృష్టిస్తుందని, ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు మరోసారి బాధ్యతలు స్వీకరిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ బద్దెల రాజన్న, కప్పల ఆనంద్, రామచంద్ర నాయుడు, గండికోట గణేష్ బాబు, వెంకట్రమణ, గుండ్ల కృష్ణయ్య, ఎం.జయరాం లు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




సిద్ధవటం జనవరి 29(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం మండలం, మాధవరం 1 గ్రామపంచాయతీ లోని జీవీఎస్ ఓరియంటల్ హైస్కూల్ లో 2009 వ సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న విద్యార్థులు కడప శిల్పారామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు వారు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పుత్తా సుధీర్రాయల్,సుబ్బారాయుడు,యోగేంద్ర,దివ్యభారతి,మీనా,పెంచలయ్య,శ్రీనివాసులు,మల్లి కార్జున,మస్తాన్,సుబ్బయ్య,అనీస్,వనజ, వరలక్ష్మి, వెంకటలక్ష్మి,విశ్వనాథ్రెడ్డి షబహ్నం పాల్గొన్నారు

# చైతన్య సర్వీస్ సొసైటీ విద్యార్థుల ధర్నా కు షాజహాన్ బాషా మద్దతు.

**అనాధ పిల్లలకు కేటాయించిన స్థలాన్ని కబ్జా చేయడం దుర్మార్గం.**
**రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ సంఘీభావం.**







మదనపల్లె జనవరి 29, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె పట్టణం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట చైతన్య సర్వీస్ సొసైటీ ఆశ్రమం నిర్వాహకులు విద్యార్థుల తో కలసి తలపెట్టిన ధర్నాకు మదనపల్లి మాజీ శాసన సభ్యులు తెలుగుదేశం నాయకులు షాజహాన్ బాషా సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. సోమవారం అయన ధర్నా లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ శనివారం లోపు రెవెన్యూ అధికారులు సమస్య ను పరిష్కారం చేయాలని లేని పక్షం లో సోమవారం తామే ప్రహరీ గోడ నిర్మాణం చేసి సంస్థ నిర్వాహకులకు అప్పగిస్తామని ప్రకటించారు. అనాధ విద్యార్థులు కోసం కేటాయించిన స్థలం వివాదం లో పాలకులు, అధికారులు వెంటనే జోక్యం చేసుకొని సమస్య ను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ సౌత్ ఇండియా అధ్యక్షులు గంపల గంగరాజు, రాష్ట్ర అధ్యక్షులు మేకల విజయ్ మోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూలకుంట్ల హరి బాబు, రాష్ట్ర యువత అధ్యక్షులు టెకు పల్లి శ్రీనివాసులు, సౌత్ ఇండియా ప్రధాన కార్య దర్శి కొత్త ఉడుము శంకర, శివ, చందు, చిన్ని, బాబు మరియు రాష్ట్ర వాల్మీకి ధర్మ సమాజ్ నాయకులతో పాటు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొని సంఘీ భావం ప్రకటించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిస్వార్థంగా చైతన్య సర్వీస్ సొసైటీ తల్లిదండ్రులు లేని అనాధలకు విద్యాబుద్ధులు నేర్పి వారికి ఆశ్రయం కల్పిస్తూ ప్రయోజకులు చేస్తుంటే సంస్థకు కేటాయించిన స్థలంలో కబ్జాదారులు ప్రవేశించ డాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. దీనిపై రెవెన్యూ అధికారులు విచారణ జరిపి న్యాయం చెయాలని కోరారు.అదే విధంగా అనాధ బాలల హక్కులకు భంగం కలిగిస్తే సహించేది లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారికైనా శిక్షలు తప్పవని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ స్టేట్ జనరల్ సెక్రటరీ ఎన్.చంద్రకళా రెడ్డి అన్నారు. చైతన్య సర్వీస్ సొసైటీలోని పిల్లల సంరక్షణ కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిని ఆక్రమించుకోవడానికి కొందరు ప్రయత్నిస్తుండ డంతో చిన్నారులు,సంస్థ నిర్వాహకులు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన దీక్ష ఆమె సంఘీభావం తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ వాణి, బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు, చైతన్య సర్వీస్ సొసైటీ చిన్నారులు మరియు నిర్వాహకులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో దీనీ ఇజ్తిమా





ఒంటిమిట్ట జనవరి 29 తరణం విలేఖరి ఎవరి జీవితంలో అల్లాహ్ ప్రార్థన లేదో వారి జీవితం నిరర్థకం అని జామియా నూరుల్లా ట్రస్ట్ అధినేత క్వారీ అబ్దుల్ సుబహాన్ అన్నారు. ఆదివారం ఒంటిమిట్ట మండల పరిధిలోని మలకాటుపల్లి క్రాస్ వద్ద ఉన్న నూరాబాద్ లోని మదరసాలో ధర్మ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిపూర్ణమైన విశ్వాసం కలిగి ఉండాలని అన్నారు. అల్లా కనిపించడం లేదు, స్వర్గము కనిపించడం లేదు, నరకము కనిపించడం లేదు, మరణానంతర జీవితం కనిపించడం లేదు, సమాజ జీవితం కనపడడం లేదు, పరలోకము కనపడడం లేదు, కష్ట సుఖాలు కనబడడం లేదు, దేవదూతలు కనపడడం లేదు, పరలోకం యొక్క విషయాలు కనిపించకపోయినా ఎవరైతే పరలోకాన్ని నమ్ముతారో వారే అల్లా అని అన్నారు. ప్రవచన కార్యక్రమాలలో దైవ ప్రార్థనలను ఏ విధంగా నిర్వహించాల, ఏ విధంగా అల్లాతో ప్రసన్నము కావాలా అన్నటువంటి విషయాలు వివరించడం జరిగిందన్నారు. మానవులందరూ సరైన పద్ధతిలో జీవితాన్ని గడపాలని సందేశాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. నాలుగు జిల్లాల నుండి ముస్లిం సోదరులు పదివేల మంది భారీ సంఖ్యలో హాజరయ్యారని వారు తెలిపారు. సంతృప్తికరంగా ఆధ్యాత్మిక బోధనలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రదేశము మదరసాల ఆధ్యాత్మిక సమావేశ నిర్వహించడం జరుగుతున్నదని, రాష్ట్రములోని నలుమూలల నుండి ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో హాజరవుతారని అన్నారు. ఆధ్యాత్మిక సమావేశాల వల్ల వారి జీవితాలను మార్చుకొని విశ్వాసవంతమైన జీవితాన్ని గడిపేలా ఇవి తోడ్పడుతాయని అన్నారు. మనిషి మనుగడ దైవచింతన, ఆధ్యాత్మిక చింతన, నీతి వాక్యాలు భగవంతుని స్మరించుకోవడం, సత్ప్రవర్తన తో మనిషి మెలిగేలా మనిషి మనుగడను తీర్చిదిద్దుకోవాలని అన్నారు. మత పెద్దలు ముస్లిం సోదరులకు దైవ మార్గాల గురించి, సత్ప్రవర్తన గురించి కూలంకుశంగా వివరించారు. ఇస్తిమాలు జరపడం వలన మనిషికి మేధో శక్తి పెరుగుతుందని, మంచి మాటలు వినడం వలన వారు సన్మార్గంలో దైవమార్గంలో ధర్మ మార్గంలో నడుచుకుంటారని అన్నారు. ప్రతి ఒక్కరూ దైవమార్గంలో నడుచుకొని ఎవరికి హాని కలగకుండా ఎవరి మనసు నొప్పించకుండా మనిషి జీవించాలన్నారు. దీనీ ఇజ్తిమాకు హాజరైన ముస్లిం సోదరులకు, అన్ని కులాల వారికి భోజన వసతిని కల్పించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, వక్తలు, మౌజములు, ఇమాములు, ముస్లిం మైనారిటీ సోదరులు దూదేకుల సోదరులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కౌన్సిలింగ్ మొదలుకాకమునుపే ఇతరరాష్ట్రాల విద్యార్థులతో అక్రమ అడ్మిషన్లు

**-ప్రైవేట్ బిఈడి కళాశాలల నికృష్టచర్య.**
**- తెలిసీ అలాంటి కళాశాలలపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్న యోగివేమున విశ్వవిద్యాలయం ఉపకులపతి చింతా సుధాకర్.**
**- ప్రభుత్వం చింతా సుధాకర్ పై చర్యలు తీసుకోవాలి.**
**-పిడిఎస్ యు డివైఎఫ్ఐ ఆందోళన.**




కడప , చిన్న చౌక్, జనవరి -29-(తరణం విలేఖరి)-బి ఈ డి (ప్రైవేట్) కళాశాలల యాజమాన్యాలు కౌన్సెలింగ్ పూర్తికాకమునుపే ఇష్టానుసారంగా మేనేజ్మెంట్ సీట్లు భర్తీ చేశారని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి జి. శ్రీనాథ్ యాదవ్,డివైఎఫ్ఐ నగర అధ్యక్షుడు ఎస్.షాకీర్,పిడియస్ యు నగర కార్యదర్శి గణేష్ లు ఆరోపించారు.సోమవారం నగరంలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎదుట వారు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలో కొనసాగుతున్న బీఈడీ (ప్రైవేట్) కళాశాలలు కౌన్సిలింగ్ అడ్మిషన్ ప్రక్రియ పూర్తికాకమునుపే మేనేజ్మెంట్ సీట్లు భర్తీచేశారని అదికూడా స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఇతర రాష్ట్రాలైన ఒడిశా,పశ్చిమబెంగాల్, బీహార్ కు చెందిన విద్యార్థులను చేర్చుకోవడం జరిగిందని, అదికూడా ఇష్టానుసారంగా తమకు నచ్చినట్లు ఒక్కోసీటుకు 70 వేల రూపాయలనుండి 90 వేల రూపాయలవరకు ఉన్నత విద్యా మండలి నిబంధనలకు విరుద్ధంగా భర్తీచేశారని, అదేవిధంగా ప్రైవేట్ బీఈడీ కళాశాలలకు కేవలం బోర్డులుకూడా పెట్టకుండా బిల్డింగ్స్,అధ్యాపకులు,అసలు లేకుండానే,తనిఖీలకువచ్చిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించారని మండిపడ్డారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి చింతా సుధాకర్ కు పలుమార్లు పిర్యాదు చేసినప్పటికి నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం సరైనది కాదన్నారు.ప్రభుత్వం స్పందించి విసి పై చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజనసంఘాల నాయకులు మదన్,రెడ్డి వరప్రసాద్, శ్రీకాంత్, గిరిధర్, అల్లాబకాష్ తదితరులు పాల్గొన్నారు

# బలిజలకు అధిక ప్రధాన్యత ఇచ్చిన పార్టీలకే మద్దతు.

**రాజకీయంగా పదవులు కేటాయించడంలో బలిజలను మోసం చేస్తున్న పార్టీలు.**
**రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు ప్రసాద్ రాయల్.**



మదనపల్లె జనవరి 29, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె బరిలో బలమైన సామాజిక వర్గానికి చెందిన బలిజలకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో అన్ని పార్టీలు మోసం చేశాయని రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు ప్రసాద్ రాయల్ విమర్శించారు. సోమవారం రాయల్ యూత్ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రసాద్ రాయల్ మాట్లాడుతూ మదనపల్లి నియోజక వర్గంలో 56 వేల ఓట్లు ఉన్న బలిజ సామాజిక వర్గానికి రాజకీయ ప్రధాన్యత అంతంత మాత్రమే అని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక సమీకరణాల పేరుతో బలిజలకు ప్రతిసారి మోసం జరుగుతోందని వెల్లడించారు. పుంగనూరు, మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాలలో అత్యధికంగా బలిజ ఓటర్లు వున్నారని, రాజంపేట పార్లమెంటు పరిధిలో బలిజ సామాజిక వర్గం అత్యధికంగా నాలుగు లక్షలకు పైబడి ఓట్లర్లు వున్నారని వెల్లడించారు. మదనపల్లె నియోజకవర్గంలో దొడ్డ సీతారామయ్య తర్వాత బలిజ సామాజిక వర్గం నుంచి కాంగ్రెస్, టిడిపి, వైసిపి లో ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదన్నారు.నిజాయితీ పరుడైన దొడ్డ సీతా రామయ్య బలిజ జాతీ ఆణిముత్యం అని అభివర్ణించారు. బలిజలకు అధిక ప్రధాన్యత కల్పించిన పార్టీకే ఓట్లు వేస్తామని, రాజకీయంగా, ప్రజా ప్రతినిధులుగా అధిక ప్రదాన కల్పించాలని డిమాండ్ చేశారు.

# ఎర్రచందనం దొంగలు వైసీపీ అభ్యర్థులా

**తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**




రాజంపేట.జనవరి. 29 (తరణం ప్రతినిధి)వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎర్రచందనం దొంగలను ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించడం సిగ్గుచేటని,వైస్సార్సీపీ దురాగాతాలకు ప్రజాకోర్టులోనే శిక్షపడే సమయం ఆసన్నమైందని,జగన్ రెడ్డికి ఇక మిగిలింది 74 రోజులు మాత్రమేనని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు జగన్ మోహన్ రాజు అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఎన్నికలు ఎప్పుడు జరిగినా జగన్ రెడ్డి పరిపాలనకు స్వస్తి పలకడానికి యువత,రైతులు, ప్రజలు, ఉద్యోగస్తులంతా ముక్తకంఠంతో సిద్ధంగా ఉన్నారని, వైసిపికి కౌంట్ డౌన్ మొదలైందన్నారు.ఎన్నికల ముందు నా ఎస్సీ,నా ఎస్టీ,నా బీసీ,నా మైనారిటీలు అంటూ ప్రగల్బాలు పలికిన జగన్ రెడ్డి, నేడు దళిత అభ్యర్థులను మాత్రమే మార్చడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు,పెద్దిరెడ్డి అరాచక విధానాలపై సత్యవేడు నియోజకవర్గ దళిత ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వ్యాఖ్యలపై సమాధానం చెప్పగలరా అని ప్రశ్నించారు.ఎర్రచందనంతో మీకున్న సంబంధాలు నిజం కాదా..? మీ ఆత్మీయుడైన ఎర్రచందనం స్మగ్లర్ విజయానంద రెడ్డికి వైసిపి టికెట్ కేటాయించడమే ఇందుకు నిదర్శనం కాదా అని ప్రశ్నించారు.వైకాపా అసమర్థ పరిపాలన వల్లే రాష్ట్రంలో అప్పులు పెరిగి వాటికి వడ్డీలు భారీగా పెరగడంతో అధిక భారం ప్రజలపైన పడుతుందని, ఒకప్పుడు 200 రూపాయలు ఉన్న కరెంటు బిల్లులు ఇప్పుడు ఐదు రెట్లు పెరిగి 1000కి చేరిందని విమర్శించారు.గత టిడిపి ప్రభుత్వంలో లేని అప్పులు,కష్టాలు ఇప్పుడు ఎందుకు వచ్చాయో ప్రజలే ఆలోచించుకోవాలని, మద్యం, నిత్యవసర ధరలు, ఆర్టీసీ బస్సు చార్జీలను పెంచుతూ ఈ వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను దోచుకుంటుందని విమర్శించారు. ఒకవైపు ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని జగన్ రెడ్డి, వైసీపీ నేతలు చెబుతుంటే, మరోవైపు ప్రజలు కూడా వారిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని జగన్ మోహన్ రాజు జోష్యం చెప్పారు.ఆంధ్రప్రదేశ్ ను పూర్తిగా నాశనం చేసిన వైకాపా ఎన్నికల తర్వాత వైస్సార్సీపీ జెండా రాష్ట్రంలో పూర్తిగా కనుమరుగుతుందన్నారు.వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ఒక ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని,అదే టిడిపి అధికారంలో ఉంటే సాగునీటి ప్రాజెక్టులన్ని పూర్తి చేసేవారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, తులసి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు..

# సామాజిక న్యాయం కోసం విప్రోత్సవం



కడప జనవరి 29 (తరణం విలేకరి)సామాజిక న్యాయం కోరుతూ ఉమ్మడి విశాఖపట్నం జిల్లాల బ్రాహ్మణ సంఘాలు నేతృత్వంలో వచ్చే నెల ఫిబ్రవరి 4 వ తేదీన వేలాదిమందితో విప్రోత్సవం నిర్వహించుటకు అగనంపూడి శారదా గాయత్రి బ్రాహ్మణ సంఘము ఆధ్వర్యంలో, అధ్యక్షుడు డి సుబ్బారావు ఆధ్వర్యంలో, డి వ్యాసశర్మ, జి పూర్ణానంద శర్మ ,నేతృత్వంలో పూర్ణానంద శర్మ ఆఫీసులో విప్రోత్సవం విజయవంతం చేయుటకు సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి విప్రోత్సవంనిర్వాహక సభ్యులు కె చరణ్, డి వ్యాసశర్మ, చిన్న శ్రీను,కె వి రామభద్రుడు విప్రోత్సవం దిగ్విజయం చెయ్యడానికి,ఆర్థిక, రాజకీయ,సామాజికం గా బ్రాహ్మణ వెనుకబాటుతనం పై చర్చించారు.విప్రోత్సవ వేదిక గా బ్రాహ్మణ సమస్యలను పాలకుల దృష్టి కి తీసుకెళ్తామని చెప్పారు.రాజకీయల తీతం గా నిర్వహిస్తున్న సభ మాత్రమే నని, బ్రాహ్మణ అభ్యుదయం కోసమే ఈ సభ నిర్వహించడం జరుగుతోందని చెప్పడం జరిగింది. ఈ విప్రోత్సవం తర్వాత బ్రాహ్మణ లందరికి ఒక హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి ,సమస్యల పరిష్కార దిశగా,ప్రతి ఒక్క బ్రాహ్మణ కుటుంబానికి సహాయ పడేలా కార్యక్రమ రూప కల్పన ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ధర్మాల సుబ్బారావు, ధర్మాల వ్యాసశర్మ, జి పూర్ణానంద శర్మ,కె చరణ్,కె వి రామభద్రుడు,చిన్న శ్రీను,బి వెంకట సత్య రామ కృష్ణ,చింత రామ కృష్ణ శర్మ, డి అన్నపూర్ణ,ఎం వరహాల పంతులు,ఎమ్ సుబ్రమణ్యం,ఎం సంపత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అగ్ర నాయకులు నర్సారెడ్డి మృతి పట్ల తీవ్ర సంతాపం

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.

ఖానాపూర్ జనవరి 29(తరణం బ్యూరో)ఉమ్మడి అదిలాబాద్ ప్రస్తుత నిర్మల్ జిల్లా అగ్రనేత సీనియర్ కాంగ్రెస్ నాయకులుమాజీ మంత్రి నర్సారెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, గొప్ప నాయకుడిని కోల్పోయామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. హైదరాబాద్లోని వైట్ హౌస్ లో నర్సారెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ.నర్సారెడ్డి కాంగ్రెస్ హయాంలో పిసిసి చీఫ్ గా 2ఏళ్ళ పాటు పని చేశారని గుర్తు చేశారు. అయన కొన్ని పర్యాయాలుగా ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రిగా ప్రజలకు సేవలు అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ నేడు ఒక గొప్ప నేతను కోల్పోయిందని పేర్కొన్నారు. వారి మరణం యావత్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని,మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలుపుతూ...అయన పవిత్ర ఆత్మకు శాంతికి చేకూరాలని ఎమ్మెల్యే బొజ్జుపటేల్ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జిల్లా ఇన్చార్జి



మంత్రి సీతక్క నిర్మల్ జిల్లా పార్టీ అధ్యక్షులు కే శ్రీ హరిరావు మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసీసంస్కృతి సంప్రదాయాలను మరచిపోరాదు భావితరాలు గుర్తుతెరగాలి

### ఏం ఎల్ ఏ బొజ్జు

ఖానాపూర్ జనవరి 29(తరణం బ్యూరో) ఆదివాసులు తన సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోరాదని ఇవి భవితరాలు గుర్తులు కావాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారుఖానాపూర్ నియోజకవర్గంలోనిఇంద్రవెల్లి మండలంలోని దోడందా గ్రామపంచాయతీ పరిధిలోని జంగున్ భూయారీ దేవస్థానములో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. తరతరాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను ఆచారాలను, కట్టుబాట్లను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు గొప్పవని పేర్కొన్నారు. కొన్ని దశాబ్దాలుగా ఆదివాసీలు చిరుధాన్యాలు పండించేవారని రాను రాను వాణిజ్య పంటలపై ఆధారపడడం సరి కాదని అన్నారు. జొన్నలు, రాగులు, మినుములు, కొర్రలు,పేసర్లు, సామాలు లాంటి పంటలనేవి అంతరించిపోతున్నాయని దాన్ని కాపాడాల్సిన బాధ్యత ఆదివాసులైన మనపై ఎంతైనా ఉందని బొజ్జు అన్నారు. కాలానికి అనుగుణంగా కొత్త సంస్కృతి,సంప్రదాయాలను అలవర్చుకొని ఏళ్లుగా ఎంతో నియమనిష్టలతో పాటిస్తున్నా సంస్కృతి సంప్రదాయాలను మర్చిపోతే వచ్చే తరాలు కాలగర్భంలో కలిసి పోతాయని చెప్పారు జంగుబాయి ఆలయ పరిసరాల్లో నీటి, కరెంటు, వసతి, రోడ్డు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు దట్టమైన అడవిలో వాగులు వంకలు దాటి గుహల్లో గల దేవతను దర్శించుకుని సాంప్రదాయ



హారతిని ఇచ్చి నియోజకవర్గ ప్రజల్ని శాంతి సౌభాగ్యాలతో కడతేర్చాలని ఎమ్మెల్యే బొ జ్జు పటేల్ దేవతను కోరారు

# రాసవత్తరంగా సాగుతున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు







రాజంపేట. జనవరి. 29 (తరణం ప్రతినిధి) రాజంపేట పట్టణంలోనిస్థానిక ఇన్ఫాంట్ జీసస్ హై స్కూల్లో 67వ అండర్ 14 జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు రెండవ రోజు రసవత్తరంగా సాగుతున్నాయి. ఆదివారం ఈ కబడ్డీ పోటీలను రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, ఆర్డిఓ రామకృష్ణారెడ్డిలు ప్రారంభించారు. ఈ పోటీలు విద్యాశాఖ అధికారి పురుషోత్తం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. సోమవారం జరిగిన పోటీలకు సంభదించి వివరాలిలా ఉన్నాయి. ఉదయం విద్యా భారతి, బీహార్ ల మధ్య పోటీలు ప్రారంభమయ్యాయి. ఇందులో బీహార్ జట్టు నాలుగు పాయింట్ల తేడాతో విజయం సాధించింది. అనంతరం పంజాబ్ మరియు వెస్ట్ బెంగాల్ మధ్య జరిగిన పోటీల్లో పంజాబ్ జట్టు ఐదు పాయింట్ల తేడాతో విజయం సాధించింది. జమ్ము మరియు తమిళనాడు జట్లమధ్య జరిగిన పోటీల్లో తమిళనాడు జట్టు 63 పాయింట్లు తేడాతో గెలిచింది. కోర్టు నెంబర్ ఒకటిలో జరిగిన కేరళ మరియు చంధీఘర్ పోటీలలో 34 పాయింట్ల తేడాతో కేరళ జట్టు విజయం సాధించింది. కర్ణాటక మరియు హర్యానాల మధ్య జరిగిన పోటీలో 66 పాయింట్లు తేడాతో హర్యానా విజయం సాధించింది. విద్యా భారతి మరియు కెవిఎస్ ల మధ్య జరిగిన పోటీలో 11 పాయింట్లు తేడాతో విద్యా భారతి జట్టు విజయం సాధించింది. ఉత్తర ప్రదేశ్ మరియు ఎన్ వి ఎస్ జట్లు మధ్య జరిగిన పోటీలో ఐదు పాయింట్లు తేడాతో ఉత్తర ప్రదేశ్ విజయం సాధించగా ఢిల్లీ మరియు గుజరాత్ ల మధ్య జరిగిన పోటీలో నాలుగు పాయింట్లు తేడాతో ఢిల్లీ విజయం సాధించింది. ఉత్తరాఖండ్ మరియు చత్తీస్గడ్ మధ్య జరిగిన పోటీలో 34 పాయింట్లు తేడాతో ఛత్తీస్గడ్ విజయం సాధించగా సి ఐ ఎస్ సి ఈ మరియు ఆంధ్రప్రదేశ్లో జట్లు మధ్య జరిగిన పోటీలో ఆంధ్రప్రదేశ్ తొమ్మిది పాయింట్లు తేడాతో విజయం సాధించింది.

# చలో విజయవాడ ను జయప్రదం చేయండి

### - బి టి ఏ

అన్నమయ్య జనవరి 29( తరణం బ్యూరో)దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 5న విజయవాడ ధర్నా చౌక్ నందు బహుజన టీచర్స్ అసోసియేషన్ చేపట్టే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బహుజన్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పల్లం రామచంద్ర ఉద్యోగ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు ఈరోజు సాయంత్రం వారు వీరబల్లిలో ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల నుండి ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిల విషయంలో సాచివేత ధోరణి అవలంబిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలను మానసిక ఆందోళన గురి చేసిందని గత రెండు సంవత్సరాల నుండి సరెండర్ లీవులు చెల్లించలేదని ఏపీజీఎల్ఐ రుణాలు గాని మెచ్యూర్ అయిన బాండ్ల చెల్లింపులు గాని గత జూన్ నుండి నిలిపివేయబడ్డాయని పిఎఫ్ లోన్లు మేము నోటీస్ ఇచ్చాక కొందరికి మంజూరు చేసినట్లు తెలిపారు అధికారంలోకి వచ్చాక వారంలో సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరిస్తామని మాట తప్పిన ప్రభుత్వం జిపిఎస్ తీసుకొచ్చి మరో కొత్త సమస్యను సృష్టించిందన్నారు గతంలో మేము ఎలాంటి ప్రీమియం చెల్లించకుండా మెడికల్ రియంబర్స్మెంట్ సౌకర్యం పొందామని కానీ ఇప్పుడు నెల నెలా హెల్త్ కార్డులకు ప్రీమియం చెల్లిస్తూ ఉన్నామన్నారు 11వ పిఆర్సి బకాయిలు చెల్లించకుండానే 12వ పిఆర్సి సమయం వచ్చేసిందని, జీవో ఎంఎస్ నెంబర్ 117 తీసుకొచ్చి ప్రాథమిక పాఠశాలలను ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చడమే గాక మూడు నాలుగు ఐదు తరగతుల మెర్జింగ్ వలన విద్యార్థులు డ్రాప్



అవుట్ గా మారే పరిస్థితి ఏర్పడిందన్నారు ఈ జీవో వలన ప్రైవేట్ విద్యా సంస్థలు బాగుపడగా ప్రభుత్వ విద్యాసంస్థలు కుదేలయ్యాయని మున్సిపల్ స్కూల్స్ లోనూ, ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్ లోను, కస్తూరిబా పాఠశాలల్లోనూ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలలోనూ, అనేక సమస్యలు విద్యావ్యవస్థను పట్టిపీడిస్తున్నాయని వీటన్నింటి పరిష్కారం కోసం ఫిబ్రవరి 5న విజయవాడ ధర్నా చౌక్ వద్ద మహా ధర్నాకు పిలుపు ఇచ్చామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలోబీటీఏ మండల అధ్యక్షుడు ఇర్షాద్ జిల్లా ట్రెజరర్ గోపాల్ దాస్ రాజశేఖర్ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన పోలీసు సేవలు

### జిల్లా ప్రజలకు అందించాలి
### జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



నిర్మల్ జనవరి 29(తరణం బ్యూరో) నాణ్యమైన పోలీసులను ప్రజలకు అందించాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అన్నారు సోమవారం స్థానిక జిల్లా పోలీసు కార్యలములో ప్రజా పిర్యాదుల విభాగం నిర్వహించారు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పిర్యాదుదారులు హాజరై సమస్యలను ఎస్పీ కి తెలియజేసి అర్జిలను సమర్పించారు, వారినీ అప్యాయంగా పలకరించి ఓపిగ్గా సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య పరిష్కారానికి ఆదేశించారు, ఈ సందర్భంగా ఎస్పీ జానకి మాట్లాడుతూ... సామాన్య ప్రజలకు పోలీసు అండగా ఉండాలని వారితో స్నేహబావంగా మేసులు కోవాలని తెలిపారు, శాంతి భద్రతలను విఘాతం కల్గించే వారిపట్ల కఠినంగా చట్టరీత్యా చర్యలుంటాయని సూచించారు. పోలీసుల సహాయం కావాలనుకున్నా వాళ్ళు పోలీసు స్టేషన్ లో నిర్భయంగా ధరాఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అనుమాస్పదన వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి వస్తే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్చేయలని అన్నారు లేదా జిల్లా వాట్సప్ నెం.8712659599లకు సమాచారం తెలియజేయాలని ఎస్పిజనకి షర్మిళ అన్నారు. సైబర్ నేరాలు పెరుగుతున్నందున ప్రజల ప్రమాదంగా ఉంది ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉండాలని అన్నారు

# ప్రజా సమస్యల్ని సత్వరంగా పరిష్కరించాలి
# ప్రజావాణిలో 37 దరఖాస్తులు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



నిర్మల్ జనవరి 29(తరణం బ్యూరో)ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నిర్మల్జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వన్ అధికారులకు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 37 ఫిర్యాదులు అందాయన్నారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు కిశోర్ కుమార్, ఫైజాన్ అహ్మద్ లకు అర్జీదారులు అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకలిని తీర్చడమే బొజ్జన్న బువ్వ ముఖ్య ఉద్దేశం

### ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సైన్యం సభ్యులు అక్షయ్ పటేల్.



ఖానాపూర్ జనవరి 29(తరణం బ్యూరో) పేదల ఆకలిని తీర్చడమే బొజ్జన్న బువ్వ ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సైన్యం సభ్యులు అక్షయ్ పటేల్ అన్నారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి వచ్చే అర్జీదారుల ఆకలిని తీర్చేందుకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. దాదాపు6 నెలలుగా ఈ అన్నదానం కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ అన్నదాన కార్యక్రమం ఇలాగే కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు ఉన్నారు.

# వైసిపి ని విజయబాటలో నడిపించేందుకు కృషి చేస్తా

### వైఎస్సార్ సిపి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి షేక్ పర్వీన్...



అన్నమయ్య జనవరి 29 (తరణం బ్యూరో)వై సి పి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి,మరోసారి రాష్ట్ర ప్రజలకు సిఎం జగన్ మోహన్ రెడ్డి ఆవశ్యకతను వివరించి, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైసిపి ని విజయబాటలో నడిపించేందుకు కృషి చేస్తానని అన్నమయ్య జిల్లా వైఎస్సార్ సిపి మహిళా ప్రధాన కార్యదర్శి షేక్ పర్వీన్ పేర్కొన్నారు. అన్నమయ్యజిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన షేక్ పర్వీన్ ను రాయచోటి పట్టణం మండీల సమీపంలో ఆదివారం ఆమె నివాసంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రహ్మాన్,అన్నమయ్య జిల్లా వైసిపి విభాగం మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ లు ఘనంగా సన్మానించి శుభాకంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో గొప్ప బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ,అన్నమయ్య జిల్లా వైసిపి విభాగం మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్,మున్సిపల్ వైఎస్ చైర్మన్ఫయజూర్ రహ్మాన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. క్రమశిక్షణ,అంకితభావంతో పార్టీ కోసం కష్టపడే షేక్ పర్వీన్ ను గుర్తించి పార్టీ పెద్దలు పదవి ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బేపారి జబివుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు...

# అతివేగంతో టిప్పరు ఢీకొనడంతో బేయస్ కుమార్ అనే వ్యక్తి మృతి..

నెల్లూరు జనవరి 29(తరణం బ్యూరో )స్నేహితులతో కలిసి రహదారిపై నడిచి వస్తుండగా టిప్పరు ఢీ కొని యువకుడు మృతి చెందిన సంఘటన సైదాపురంలో చోటు చేసుకుంది. మృతుడు జార ండ్ ప్రాంతానికి చెందిన వాడుగా గుర్తించారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.జార ండ్ రాష్ట్రం అజూర్ బాద్ జిల్లా కేసత్ గ్రామానికి చెందిన బేయస్ కుమార్.. తన అన్న మరికొందరితో కలిసి సైదాపురం సమీపంలోని ఓ మైన్ లో ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు. ఈ నేపద్యంలో భాగంగా స్నేహితులతో కలిసి సిద్దలకోన రోడ్డు ప్రాంతంలో నడుచుకుంటూ సైదాపురంకు వెళుతుండగా... అదే సమయంలో సైదాపురంనుండి ఊటుకూరుకు అతి వేగంగా వెళుతున్న టిప్పరు బేయస్ కుమార్ ను ఢీ కొనడంతో తీవ్ర గాయాలయ్యాయి.దీంతో స్నేహితులు ఆటోలో గూడూరు ఆసుపత్రికి తరలిస్తుండగా.. మార్గ మధ్యలోనే క్షతగాత్రుడు మృతి చెందాడు. జరిగిన సంఘటనపై సైదాపురం పోలీసులకు ముతుడు సోదరుడు సీతారాం సమాచారం అందించారు. దీంతో పోలీసులు ప్రమాదానికి కారణమైన టిప్పరును స్వాదీనం చేసుకున్నారు.మృత దేహాన్ని శవ పంచనామా నిమిత్తం గూడూరులోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.




జిల్లా లో ప్రతిరోజు ఏదో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదం జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విశేషం, ఇంకనైనా జిల్లా అధికారులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు..

# చంద్రబాబు ను విమర్శించడం పాపాల పెద్దిరెడ్డికి తగదు

### జగన్ కు వెన్నుపోటు దారుడు పాపాల మంత్రి పెద్దిరెడ్డే
### టీడీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు

రాజంపేట. జనవరి. 29 (తరణం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను విమర్శించే హక్కు పాపాల పెద్దిరెడ్డికి ఎంత మాత్రం లేదని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ధ్వజమెత్తారు.సోమవారం రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దిరెడ్డి గురించి నాకు విద్యార్థి దశ నుంచే బాగా తెలుసునని చెప్పారు. 1978లో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒక మైనార్టీ నాయకుడి చేతిలో చిత్తుగా ఓడిపోయారని ఆరోపించారు.చంద్రబాబు నాయుడు విషయానికి వస్తే ఆయన విద్యార్థి దశ నుంచే నాయకుడుగా విజయాలు సాధిస్తూ వచ్చారని తెలిపారు. అటువంటి మా నాయకుడు పై పెద్దపెద్ద ఆరోపణలు చేస్తూ ప్రగల్భాలు పలకడం ఆయనకు ఎంత మాత్రం తగదని ఎద్దేవా చేశారు.జగన్మోహన్ రెడ్డి పాలనలో నీవు విజయం సాధించి మీ కుటుంబంలోని వారికే సీట్లు కేటాయించుకొని ఇసుక ,మైనింగ్ మాఫియాలను నిర్వహిస్తూ ప్రజాధనాన్ని కొల్లగొడుతూ పోలీసులను అడ్డబెట్టుకొని టిడిపి నాయకుల పై కేసులు బనాయిస్తూ సిగ్గులేని పాలన చేస్తున్నావని విమర్శించారు.దళితులను మైనార్టీలను విస్మరించి ఎదురు తిరిగిన వారిపై కేసులు బనాయిస్తూ అనేక రకాలుగా వారిని ఇబ్బందులకు గురి చేస్తూ రాజకీయాలు కొనసాగిస్తున్నావని, మీ పార్టీ సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం ఇచ్చిన ప్రకటనతోనే నీ బండారం అంతా తేటతెల్లమందని ఆరోపించారు.బెంగళూరులో లక్ష టిప్పర్ల ఇసుకను డంపింగ్ చేసుకొని కోట్ల రూపాయల దండుకుంటున్నావని ఆరోపించారు. ఆఖరుకు జాతీయ రహదారులు కూడా డైవర్ట్ చేసి కోట్ల రూపాయలు దండుకున్నావని విమర్శించారు.తిరుపతిలో టీటీడీ వారి కన్నా ఎక్కువగా నువ్వే కళ్యాణ మండపాలు నిర్మించుకొని ఒక్కొక్క కళ్యాణ మండపానికి అత్యధిక రేట్లు లక్షల్లో వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు.తాను కూడా కోడూరులో బత్యాల భవన్ పేరుతో కళ్యాణ మండపం నిర్మించానని దానిని పేద ప్రజల కు కేవలం 5000 రూపాయలకే ఇస్తున్నానని చెప్పారు దమ్ముంటే నువ్వు కూడా నా మాదిరిగానే తక్కువ



ధరలకు పేద ప్రజలు కోసం కళ్యాణ మండపాలు కట్టించాలని చెప్పారు.ఎన్టీ రామారావు కు నాదెండ్ల భాస్కరరావు ఎలా వెన్నుపోటు పొడిచాడో అదేవిధంగా నీవు కూడా జగన్ కు వెన్నుపోటు పొడిచేందుకు రంగం సిద్ధం చేసుకుని జగన్మోహన్ రెడ్డిని ఎప్పుడెప్పుడు జైలుకు పంపిస్తామని పథకాలు రచిస్తున్న నీకు త్వరలోనే మీ పార్టీ నాయకులే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.పంచాయతీరాజ్ మినిస్టర్ గా ఉంటూ గ్రామపంచాయతీ ఖాతాలో నిధులను అప్పనంగా దోచుకొని మింగేసి ఖాతాలను ఖాళీ చేసిన ఘనత నీకే దక్కిందని తెలిపారు. నీ నియోజకవర్గంలో నీకు దిక్కు లేకుండా పోయేసరికి పక్కన

ఉన్నటువంటి సత్యవేడు నియోజకవర్గంలో ఆత్మీయ సమావేశాలు నిర్వహించుకుంటూ పైగా నేను కుప్పంలో పోటీ చేస్తానని చెప్పడం చూస్తే హాస్యాస్పదంగా ఉందని, ఏరోజైతే నీవు అంగళ్లలో అనవసరంగా రచ్చలు సృష్టించి పోలీసులను అడ్డం పెట్టుకొని టిడిపి నాయకులు, పేద ప్రజల మీద కేసులు బనాయించి వారిని ఇబ్బంది పెట్టావో ఆరోజే నీ నియోజకవర్గ ప్రజలు నిన్ను చిత్తుచిత్తుగా ఓడించేందుకు కంకణం కట్టుకున్నారని తెలిపారు.త్వరలోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని అధికారంలోకి వచ్చిన మూడు రోజుల్లోనే నీ మూలాల అన్నింటిని బయటపెట్టి నిన్ను జైలుకు పంపించడం ఖాయమని చెప్పారు.మా పార్టీ అధినేత పర్మిషన్ ఇచ్చి ఉంటే నీ మీద ఎప్పుడో కేసులు వేసి నువ్వు దోచుకున్న కోట్ల రూపాయలన్నింటినీ కక్కించి వసూలు చేసేవారిని చెప్పారు.ఇప్పటికైనా చంద్రబాబు నాయుడుపై ఆరోపణ లు చేయడం మానుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విధించిన గడువులోగా అర్జీలు పరిష్కారం..

### కలెక్టర్ హరినారాయణన్



స్పందన అర్జీలు వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో స్పందన అర్జీలు ప్రభుత్వం విధించిన గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలు గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో భూములకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని సర్వే అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్,జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.లవన్న, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, జిల్లా విద్యాశాఖ అధికారి గంగా భవాని, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజు, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, ఇరిగేషన్ శాఖ ఎస్.ఇ కృష్ణ మోహన్,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట్రావు, ఐ.సి.డి.ఎస్.ప్రాజెక్ట్ డైరెక్టర్ హైనా సుజన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పెంచలయ్య,డి.సి.హెచ్.స్ రమేష్ నాథ్,ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నాలుగు విడతల్లో అక్క చెల్లెమ్మలకు రూ. 1074.39 కోట్లు

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

నెల్లూరు జనవరి 29(తరణం బ్యూరో )రాష్ట్ర చరిత్రలోనే ఇచ్చిన మాటకు కట్టుబడి వైయస్సార్ ఆసరా రుణమాఫీ నగదును నాలుగు విడతలు విజయవంతంగా విడుదల చేసి, మహిళలకు ఇచ్చిన ప్రధాన హామీని సంపూర్ణంగా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు.సోమవారం తోటపల్లిగూడూరు ఎంపీడీవో కార్యాలయంలో వైయస్సార్ నాలుగో విడత నగదు పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. 2019 ఏప్రిల్ 11 నాటికి 7.98 లక్షల మహిళా సంఘాలలోని 78.94 లక్షల అక్క చెల్లెమ్మలు చెల్లించాల్సిన 25,571 కోట్ల రుణ మొత్తాన్ని నాలుగు విడతల్లో చెల్లిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి, చెప్పిన మాట ప్రకారం నాలుగు విడతలు నిధులు విడుదల చేసి మాట నిలబెట్టుకున్నారని మంత్రి చెప్పారు. ఈ మేరకు జిల్లాలో నాలుగవ విడత వైయస్సార్ ఆసరా నగదును 329846 మంది పొదుపు సభ్యులకు రూ. 270.54 కోట్లను సీఎం విడుదల చేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో నాలుగు విడతల్లో 34443 పొదుపు సంఘాల్లోని 329846 మంది మహిళలకు 1074.39 కోట్లను జమ చేసినట్లు చెప్పారు. సర్వేపల్లి నియోజక వర్గం లో 4,063 గ్రూపులకు 122.37 కోట్లు జమ చేసామని మంత్రి కాకాణి వివరించారు.తోటపల్లి గూడూరు మండలానికి సంబంధించి నాలుగో విడత వైయస్సార్ ఆసరా ద్వారా 7521మంది అక్క చెల్లెమ్మలకు రూ. 6.09 కోట్లు జమ చేసినట్లు చెప్పారు.ప్రతి కుటుంబం వద్దకు వాలంటీర్లు వచ్చి వారికి ఏ పథకాలు వర్తిస్తాయో తెలియచెప్పి, వాటిని వారి ఖాతాల్లో నేరుగా జమ చేసే విధంగా చర్యలు చేపట్టామన్నారు. అదేవిధంగా పెన్షన్లను ఇచ్చిన మాట ప్రకారం 3,000 రూపాయలకు పెంచి



అందిస్తున్నామన్నారు. జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, మత్స్యకార భరోసా, వైయస్సార్ చేయూత వంటి మరెన్నో పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మట్టి రోడ్డు లేకుండా సిమెంట్ రోడ్లను, సైడ్ కాలువలను నిర్మించామని తెలిపారు. త్రాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లను చేశామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీనిచ్చారు.చివరిగా పొదుపు గ్రూపులకు రూ. 3.20 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను, రూ. 4.55 కోట్ల స్త్రీ నిధి రుణ చెక్కులను మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి సాంబశివారెడ్డి,ఎంపీడీవో , ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జడ్పిటిసి శేషమ్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు వైయస్సార్ ఆసరా లబ్ధిదారులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఆర్ కృష్ణయ్య ను కలిసిన కే ఎం ఎల్ నర్సింహులు



రాజంపేట. జనవరి. 29 (తరణం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కడప నగరం లోని జడ్పీ సభాభవనం లో జరిగిన 18 వ రాష్ట్ర మహా సభ మరియు 2024 సంవత్సరపు డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ ఎంపీ ఆర్ . కృష్ణయ్య ను, రాష్ట్ర బిసి విద్యుత్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వీరభద్రయ్య ,ప్రముఖ తెలంగాణ గాయకుడు బిసి కళామండలి జాతీయ అధ్యక్షులు జనగళం రామలింగం, ఏపీ ఎస్ పి డి పి సి ఎల్ డిస్కం అధ్యక్షుడు పివి. మురళి మోహన్ లను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆల్ ఇండియా నేషనల్ బిసి ఫ్రంట్ కన్వీనర్ కె.యమ్.యల్.నరసింహులు ఒక ప్రకటనలో తెలిపారు.

# నెల్లూరు జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా ఆదర్శ్ రాజేంద్రన్

నెల్లూరు జనవరి 29(తరణం బ్యూరో )నెల్లూరు జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న రీ సర్వే, స్వామిత్వ ,గృహ నిర్మాణాల లక్ష్యాలను సాధించడానికి చర్యలు తీసుకుంటామని నూతన జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ వెల్లడించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అందరి సహకారంతో ప్రభుత్వం కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.కృష్ణ జిల్లా నూజివీడు సబ్ కలెక్టర్ గా పనిచేసి నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ కేరళ రాష్ట్రంలో ని క్యాలికట్ కు చెందిన వారు. ఈయన 2020 ఐ.ఏ. ఎస్ బ్యాచ్ చెందిన వారు.తొలుత జిల్లా కలెక్టర్ హరి నారాయణ్ ను నూతనంగా బాధ్యులు చేపట్టిన జాయింట్ కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం కలెక్టరేట్లోని



పలువురు అధికారులు,సిబ్బంది జాయింట్ కలెక్టర్ ను కలిసి అభినందనలు తెలిపారు.

# ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపరాదు

## జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



అన్నమయ్య జనవరి 29 (తరణం బ్యూరో) జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో అందిన ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం చూపరాదని... ఎప్పటికప్పుడు నాణ్యతగా వాటిని పరిష్కరించాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు... ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి కలెక్టరు ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, ఎస్డిసి శ్రీలేఖలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి కలెక్టరు మాట్లాడుతూ.... పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. నిర్ణీత గడువులోపు అర్జీదారులు సంతృప్తిచెందేలా నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా సంతృప్తి స్థాయి పెరిగేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు.లి స్పందన ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని...మదనపల్లి పట్టణానికి చెందిన ఏ వెంకటరమణ నాయుడు... చేనేత వృత్తిలో జీవిస్తున్న నిరుపేద అయిన తనకు చేనేత కార్మికుల పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని జిల్లా ఇంఛార్జి కలెక్టరుకు అర్జీ సమర్పించారు.చిట్వేల్ మండలం నాగవరానికి చెందిన జి. గంగాదేవి... తన భర్త శ్రీనాథుడు 2012 సంవత్సరం నుంచి జడ్పీ హైస్కూల్ నాగవరంలో తెలుగు స్కూల్ సహాయకుడిగా పని చేస్తున్నారు. అతనికి అకస్మాత్తుగా పక్షవాతం రావడం వల్ల లేవలేని స్థితిలో మంచంలో ఉన్నారని... 2022 జూన్ మాసం నుండి మెడికల్ సెలవుల్లో ఉన్నారు. తమకు ఇద్దరూ చిన్న కూతుర్లు ఉన్నారు. తన భర్త ఉద్యోగం చేసే పరిస్థితిలో లేనందున నిబంధనల మేరకు మెడికల్ ఇన్వాలిడేషన్ కింద తనకు ఉద్యోగం కల్పించాలని కోరుతూ జిల్లా ఇంఛార్జి కలెక్టరుకు అర్జీ సమర్పించారు.రాజంపేటకు ఉస్మాన్ నగర్ కు చెందిన కే. మాతమ్మ.... తన భర్త కే.శ్రీనివాసులు రాజంపేట మున్సిపల్ కార్యాలయంలో స్వీపరుగా పనిచేస్తూ 2021 మే మాసంలో గుండెపోటుతో ఆకస్మాత్తుగా మరణించారు. మాకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. జీవనం గడవడం కష్టంగా ఉంది నిబంధనలను పరిశీలించి నా భర్త ఉద్యోగాన్ని నాకు ఇప్పించవలసిందిగా విన్నవిస్తూ జిల్లా ఇంఛార్జి కలెక్టరుకు అర్జీ సమర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టులో పత్రాల చోరీ కేసులో జైలుకు వెళ్లడం తప్పదు..



నెల్లూరు జనవరి 29(తరణం బ్యూరో )టెన్షన్ పడకు... కాకాణి బ్రో.. నకిలీ మద్యం, కోర్టులో పత్రాల చోరీ కేసులో జైలుకు వెళ్ళక తప్పదు అంటూ...మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి..వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై పంచులేశారు..నెల్లూరులో సోమిరెడ్డి మీడియా మాట్లాడుతూ...తనను కాకాణి ఇష్టమొచ్చినట్లు తిడుతున్నా రని, ఎంతగా తిడితే అంతగా తన గ్రాఫ్ పెరుగుతుందన్నారు.నకిలీ మద్యం కేసులో నారాయణ చుట్టూ తిరిగిన కాకాణి... చంద్రబాబును చర్చకు పిలవడం ఆశ్చర్యంగా ఉందని,కాకాణి మూడోసారి గెలిస్తే సర్వేపల్లిని అమ్మేస్తాడని ఆయన విమర్శించారు.

# 38వ ఉరుసు మహోత్సవాలను జయప్రదం చేయుండి..

## దర్గాహ్ పీఠాధిపతి, ముతవల్లి కే.ఎస్.ఎస్.బీ నూర్ బాబా పిలుపు.



మదనపల్లె జనవరి 29, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణం, పుంగనూరు రోడ్డు, బసిని కొండ వద్ద గల బాబా అబ్దుల్ హుసేని దర్గాహ్ 38వ ఉరుసు మహోత్సవాలను జనవరి 30 నుండి ఫిబ్రవరి 1,2024 తేదీ వరకు మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు ఎమ్మిగనూరు ఫక్రి సదర్ చౌక్,బాబా ఫరీద్ దర్గాహ్ పీఠాధిపతి మరియు బాబా అబ్దుల్ హుసేని దర్గాహ్, ఫక్రీ అలా చౌక్ మేనేజర్, ముతవల్లి కే.ఎస్.ఎస్.బీ నూర్ బాబా పేర్కొన్నారు. ఇందులో భాగంగా సోమవారం దర్గాహ్ మత పెద్దలతో కలిసి ఉరుసు మహోత్సవ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూర్ బాబా మాట్లాడుతూ గత 37 సంవత్సరాలపాటు దర్గా ఉరుసు మహోత్సవాలను నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ఉరుసు ఉత్సవాల్లో భాగంగా ఈనెల 30వ తేదీ మంగళవారం (నషాన్) అదేరోజు రాత్రి 8.30గంటలకు బాబా ఫరీద్ (ర.అ) అలం కుషాయి జెండా ప్రతిస్థాపన మరియు బందారు ఖాన నిర్వహించబడునన్నారు.31వ తేదీ (బుధవారము) సాయంత్రం 6 గంటలకు బసినికొండ ఆస్థానం నుండి మదనపల్లె పట్టణము నందు ఫకీర్ల రాతీబులతో, భక్తులతో,మేళ తాళాలతో ఊరేగింపు జరిపి తిరిగి ఆస్తానాయే బసినికొండకు చేరుసన్నారు. రాత్రి 9 గంటలకు గంధం ఎక్కించబడిన తరువాత ఫాతెహాఖవ్వాలి పోటీ జరుగున న్నారు. అదేవిధంగా ఫిబ్రవరి 1వ తేదీ (గురువారము) ఉరుసు ముగింపు కార్యక్రమము బాబా అబ్దుల్ హౌస్ ని (ర.అ) బందారుఖాన తెపా జరుగునని తహాలిల్ ఫాతెహాతోపాటు గొప్ప ఖవ్వాలి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కావున ఈ ఉరుసు మహోత్సవాలకు మదనపల్లి నియోజకవర్గం నుండే కాకుండా జిల్లా నలుమూలల నుండి ప్రజల అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జాకీర్,షేక్ రియాజ్,జాఫర్ హుస్సేనీ,ఎడి ఖాదర్ వలి,షామీర్ బాషా,ఎడి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న - విల్లూరి పైడారావు



(అనకాపల్లి.జనవరి29, తరణం ప్రతినిధి)ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరులు పండుగ మహోత్సవం సందర్భంగా అనకాపల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు ఆలయం కమిటీ ఆహ్వానం మేరకు దర్శించుకున్నారు,వీరిని కమిటీ సభ్యులు అపూర్వ స్వాగతం పలికి గోత్ర నామాలతో పూజలు గావించారు, తదనంతరం దుస్సాలువతో సత్కరించి తీర్థ ప్రసాదం,స్వామి చిత్ర పటం అందజేశారు,ఈ కార్యక్రమం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో మెగా జాబు మేళా

## నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలి.. ఇంచార్జి కలెక్టర్, ఫార్మన్ అహ్మద్ ఖాన్




అన్నమయ్య జనవరి 29(తరణంబ్యూరో ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జనవరి 31, వ తేదీన బుధవారం అంగల్లు లోని స్థానిక విశ్వం డిగ్రీ %�d% పీజీ కళాశాలలో ర మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగ యువతీ , యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫార్మన్ అహ్మద్ ఖాన్ తెలియజేశారు, ఈ మెగా జాబ్ మేళా లో బహుళ జాతీయ 20 కంపెనీలు పాల్గొనుచున్నాయని , వాటి ద్వారా నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. మెగా జాబ్ మేళాలో హెటేరో డ్రగ్స్ ,,కియా మోటార్స్, ముతూట్ ఫైనాన్స్, అపోలో ఫార్మసీ, గ్లోబివా తదితర 20 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయ న్నారు. ఈ జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ /ఎమ్ ఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ , ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు.ఈ రిజినల్ జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 30 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు.ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7799587687, 8897776368, 9741432931 ఫోన్ నంబర్స్ కు సంప్రదించగలరని తెలియజేశారు.అర్హత కలిగిన అభ్యర్థులు %ప్ట్రజూం://ఎఆఆశ్రీశ్రీబఅఅజవతీంవ.ఖజూంం-ఎ.అఅ%/ లో రిజిస్టర్ చేసుకోగలరు...ఈ కార్యక్రమంలో శ్రీ సత్యనారాయణ ,డీ ఆర్ డీ ఏ పిడి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో ఇంటింటికీ భవిష్యత్తుకు గ్యారెంటీ !



కమలాపురం, జనవరి 29(తరుణం విలేకరు) కమలాపురం నగర పంచాయతీలోని ఇందిరమ్మ కాలనీలో ఇంటింటికీ వెళ్ళుతు తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి, జగన్ మోహన్ రెడ్డి చేసిన మోసాన్ని, ఈ సారి తప్పకుండా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపిస్తేనే ప్రజలకి న్యాయం జరుగుతుంది అని వివరిస్తూ ముందుకు సాగుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు. ఈ కార్యక్రమములో జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాషా, క్లస్టర్ ఇంఛార్జి దివాకర్ రెడ్డి, కాపు నాయకుడు దాది రామయ్య, జంపాల నరసింహారెడ్డి, యూనిట్ ఇంఛార్జి నబీ, గంగవరం ప్రసాద్ రెడ్డి, విభరపురం రాఘవరెడ్డి, పల్లె రామసుబ్బారెడ్డి, బోయిళ్ళ శంకర్ రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, జశ్వంత్, శ్రీను, సంబతూరు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

# మార్షల్ ఆర్ట్స్ తో ఉజ్వల భవిష్యత్తు



రాజంపేట. జనవరి. 29 (తరణం ప్రతినిధి)మార్షల్ ఆర్ట్స్ సాధన వలన యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఊటుకూరు ఎంపీటీసీ నాగ చంద్రశేఖర్ రెడ్డి, 12 వ వార్డు కౌన్సిలర్ రెడ్డిమాసి రమేష్ నాయుడు తెలియజేశారు. ఆదివారం జివిఎంసి క్లబ్ లో గల ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేఖర్ రెడ్డి, రమేష్ నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ సాధన వలన ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆత్మరక్షణ విద్యలో శిక్షణ పొందడం ఆవశ్యమని తెలిపారు. ప్రభుత్వం విద్య, ఉపాధి, ఉద్యోగాలలో మార్షల్ ఆర్ట్స్ కు స్థానం కల్పించి క్రీడాకారులను ప్రోత్సహించడం జరుగుతోందని వివరించారు. పిల్లల్ని మార్షల్ ఆర్ట్స్ నందు శిక్షణకు ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. అకాడమీ మాస్టర్ బి.సునీల్ మాట్లాడుతూ 19 మంది క్రీడాకారులు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నందు పాల్గొని ఉత్తీర్ణులై బెల్టు, సర్టిఫికెట్లు సాధించారని తెలిపారు. తమ అకాడమీ ద్వారా అనేకమంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడం జరిగిందని, సరైన సహకారం లభిస్తే దేశం గర్వించే క్రీడాకారులను అందించేందుకు ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సిద్ధంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ఉపాధ్యక్షులు బచోటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి చౌదవరం నరసింహ, కోచ్ గంగారామ్, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కమలాపురం 7 ,10 వార్డులలో వైఎస్ఆర్సిపి ప్రచారం.

కమలాపురం, జనవరి 29(తరణం విలేకరి) కమలాపురం పట్టణం 7వ వార్డు, 10 వ వార్డు లలో లోఎలక్షన్ ప్రచారంలో పాల్గొని ప్రతి ఇల్లు కు వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ,సంక్షేమ పదకాల గురించి వివరించి రాబోవు ఎలక్షన్స్ లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి భారీ మెగారిటీ తో గెలిపించాలని వైఎస్ఆర్సిపి నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాస రెడ్డి ,7వ వార్డు కౌన్సిలర్ రాజారెడ్డి ,10వార్డు కౌన్సిలర్ సుగంధి ,మస్తానయ్య నాగేశ్వర్రెడ్డి ,దేవదానం ,శావల్లి గారు,సుధీర్ గౌస్ మున్నా,,జంగం రెడ్డి ,రామాంజనేయులు రెడ్డి ,వెంకటేశ్వర్ రెడ్డి ,నరసింహులు ,జట్టి నాగేష్ ,సావిత్రమ్మ గారు,జయమ్మ,వెంకట రామి రెడ్డి , వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

# మలబార్ గోల్డ్ సామాజిక సేవలు అభినందనీయం

## డిప్యూటీ సీఎం అంజద్ బాష

కడప, జనవరి 29 (తరణం విలేకరి)మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్ భాష పేర్కొన్నారు. నగరంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో 73 మంది విద్యార్థినులకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యాజమాన్యం స్కాలర్‌షిప్పులు పంపిణీ చేసింది. ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ సీఎం విద్యార్థినులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో అతిపెద్ద బంగారు వజ్రాభరణాల వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ ,డైమండ్స్ పేద విద్యార్థినులకు స్కాలర్‌షిప్పులు ఇవ్వడం సంతోషకరన్నారు. మలబార్ గ్రూప్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ఉపకార వేతనాలు అందుకున్న విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్యారంగమే కాకుండా పర్యావరణ పరిరక్షణ, వైద్యం, పేదల ఇళ్ల గృహ నిర్మాణం తదితరాలలోనూ మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. ఆర్జేడి రవి కుమార్ మాట్లాడుతూ ఎన్ని అవాంతరాలు ఎదురైన ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలన్నారు. ఇలాంటి ఉపకార వేతనాలు అందుకునేందుకు ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి అత్యధిక మార్కులు సాధించాలని

ఉద్బోధించారు.డీవీఈఓ శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మలబార్ గోల్డ్ అందిస్తున్న స్కాలర్షిప్ ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అల్ హబీబా డిగ్రీ కళాశాల చైర్మన్ లయన్ పటాన్ అక్బర్ ఖాన్ మాట్లాడుతూ చదువుకోవాలన్న ఆకాంక్ష ఉంటే




పేదరికం ఏమాత్రం అడ్డురాదన్నారు. విద్యార్థినిలు తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పే గురువులు, అలాగే పెద్దల ఎడల గౌరవ మర్యాదలు కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ సూర్య రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్, డైమండ్స్ కడప జోనల్ హెడ్ నిఖిల్ చంద్రన్ , స్టోర్ హెడ్ లెసన్ సత్యన్, మార్కెటింగ్ మేనేజర్ ఇషాక్ బాషా , కార్పొరేటర్లు సుబ్బారెడ్డి, అజ్మతుల్లా కళాశాల అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు

# ప్రజా ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి.

## -జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



కడప, జనవరి 29 (తరణం బ్యూరో): స్పందన జగనన్నకు చెబుదాం కార్యక్రమాల ద్వారా అందే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు.. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు జేసీ జి.గణేష్ కుమార్, డిఆర్వో గంగాధర్ గౌడ్, డ్వామా పీడి యదుభూషన్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... ఫిర్యాదులకు అధికారులు.. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.స్పందన ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..: 1. మైదుకూరు మండలం, మాబూనగర్ కు చెందిన పి. గ్లోరి.. 2019లో రిజిస్ట్రేషన్ చేసిన ఒమేగా ప్రేయర్ మినిస్ట్రీస్ సభ్యులు ప్రభుత్వ స్మశాన వాటికను సద్వినియోగం చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ.. జిల్లా స్పందనలో అర్జీ సమర్పించారు.2. ఒంటిమిట్ట మండలం చిన్నకొత్తపల్లె గ్రామంకు చెందిన యు. శంకర్.. గంగ పేరూరు గ్రామ పరిధిలోని తన భూమి సమస్యను పరిష్కరించాలని కోరుతూ.. కలెక్టర్ వారికి స్పందనలో అర్జీ సమర్పించారు.3. చాపాడు మండలం గాంధీనగర్ గ్రామ ప్రజలు.. కాజీపేట మండలం, మిదుతూరు పరిధిలోని 155.50 ఎకరాల చెరువు భూమిని పట్టా భూమిగా మర్పించాలని కోరుతూ.. జిల్లా స్పందనలో అర్జీ సమర్పించుకున్నారు.4. వల్లూరు మండలం.. టి.జి. పల్లెకు చెందిన ఏసోబు.. సి.కె.దిన్నె మండల రెవెన్యూ పరిధిలో ప్రభుత్వం తనకు ఇచ్చిన 1.59 సెంట్ల స్థలాన్ని వేరేవాళ్ళు తమ పేరుతో న్7లైన్ చేసుకున్నారని, తిరిగి తన పేరుతో రిజిస్టర్ చేయించి.. న్యాయం2 చేయాలని కోరుతూ.. జిల్లా కలెక్టర్ వారికి అర్జీ సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపివో వెంకట రావు, ఆర్ అండ్ బి ఎస్.ఈ. మహేశ్వర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస రెడ్డి, డిటీసీ మీరాప్రసాద్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ వీరన్న, జిల్లా వ్యవసాయ అధికారి జేడీ నాగేశ్వరరావు, హౌసింగ్, డ్వామా, ఐసిడిఎస్ పీడిలు కృష్ణయ్య, యదుభూషన్ రెడ్డి, శ్రీలక్ష్మీ లు, ఎస్ సి కార్పొరేషన్ ఈడి వెంకట సుబ్బయ్య, బిసి సంక్షేమ శాఖ అధికారి బ్రహ్మయ్య, డిఎమ్ హెచ్ ఓ డా. నాగరాజు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.రమాదేవి, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ మాల మహానాడు క్యాలెండర్ఆవిష్కరించిన కలెక్టర్



కడప, జనవరి 29 (తరణం విలేకరి)ఏపీ రాష్ట్ర మాల మహానాడుకడప నగర అధ్యక్షులు చెంచుల దేవిడ్ సత్య రాజు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ విజయరామరాజు క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ముందుగా ఏపీ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు జాకట విజయ్ శేఖర్ పూల బొకేను కలెక్టర్ కు అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రాలతో క్యాలెండర్ ను చక్కగా ముద్రించారని అభినందించారు. ఏపీ మాల మహానాడు అణగారిన వర్గాలకు మరింత సేవ చేయాలని సూచించారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు విజయ్ శేఖర్ మాట్లాడుతూ సమాజంలోని బడుగు జీవులకు మాల మహానాడు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ మాల మహానాడు (జాకట విజయ్ శేఖర్ వర్గం)రాయలసీమ అధ్యక్షులు ఇల్లూరి సురేష్, వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు జేష్టాది భాస్కర్, జిల్లా కార్యదర్శి సంజీవయ్య,జిల్లా ఉపాధ్యక్షులు పందీటి శ్రీనివాసులు,నగర అధ్యక్షులు సి.డేవిడ్ సత్యరాజు,నగర మహిళా అధ్యక్షురాలు శిరీష, బీసీ నాయకులు భాస్కర్,లీగల్ అడ్వైజర్ ఓబులేష్, నగర ఉపాధ్యక్షులు మణి తదితరులు పాల్గొన్నారు

# వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



బ్రహ్మంగారి మఠం,జనవరి 29(తరణం విలేఖరి) :ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మండలంలోని రేకులకుంట పంచాయతీలో పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే జడ్పిటిసి రామగోవింద రెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ రాజా నాయుడు లతో కలిసి రేకులకుంట నూతన గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య నాయుడు, రమణయ్య నాయుడు ఆధ్వర్యంలో నూరు కుటుంబాలు వైసీపీలో చేరారు. అనంతరం ఎంపీపీ వీరనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో రేకులకుంట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంగమునిరెడ్డి, వైస్ ఎంపీపీ రాజా నాయుడు, పార్టీ అధ్యక్షుడు రత్నకుమార్, సహకార సంఘం చైర్మన్ సుబ్బారెడ్డి, మైదుకూరు వ్యవసాయ మార్కెట్ మన్యం శంకర్ రెడ్డి తో మహా మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ ఉద్యోగులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నీకు ఓటు అడిగే హక్కు లేదు.

## మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి సంచలన వ్యాఖ్యలు

కమలాపురం, జనవరి 29 (తరణం విలేఖరి) ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి పైన, సీఎం జగన్ మోహన్ రెడ్డి పైన కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి పై ఘాటు అయినావిమర్శలు చేశారు.కమలాపురం పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. వైఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఎంతో గొప్ప పాలన అందించాడని తండ్రి పేరు చెప్పి ఒక్క అవకాశం అంటూ అధికారాన్ని పొంది రాష్ట్రాన్ని ముప్పై ఏళ్ళు వెనక్కి తీసుకెళ్ళాడని నాడు తండ్రిని బెదిరించి లక్ష కోట్లు జగన్మోహన్ రెడ్డి దోచుకున్నాడని ఇప్పుడు మళ్ళీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మరో లక్ష కోట్లు దోచుకున్నాడన్నారు. జగన్ పాలన మరో 75 రోజులేనని, టిడిపి-జనసేన కూటమి భారీ మెజారిటీతో అధికారంలోకి వస్తుందని షర్మిల రాకతో వచ్చే ఎన్నికల్లో వైసీపికి ఒక్క సీటు కూడా దక్కదని హితవు పలికారు. రాష్ట్రంలోని మద్యం షాపుల్లో జగన్మోహన్ రెడ్డి మనుషుల తయారుచేసిన బ్రాండ్లు అమ్ముకొని వాటి డబ్బులు ఆ నాయకులకే వెళ్తున్నాయని అన్నారు. మామకు భూ ధాహం, జగన్మోహన్ రెడ్డికి దాన దాహం ఉందని అన్నారు.ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కన్ను పడిన ప్రతీదీ కబ్జా చేశాడని, కమలాపురంలో రైల్వే గేట్ నిర్మించిన తరువాతనే ఓట్లు అడుగుతానన్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి 75రోజుల్లో పూర్తి చేయడానికి మంత్ర శక్తులు లేవని ఎలాగూ బ్రిడ్జి కట్టలేడని ప్రజలు ఛీకొట్టక ముందే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రాజకీయ సన్యాసం తీసుకొని దోచుకున్న వెయ్యి కోట్ల సొమ్మును, కబ్జాలు చేసిన భూములను చూసుకుంటూ గడపాలని విమర్శించారు. సర్వరాయసాగర్ ప్రాజెక్టులో నీళ్ళు ఉన్నా కాలువలు నిర్మించకపోవడంతో రైతులకు ఉపయోగపడలేదని కానీ ఎమ్మెల్యే



రవీంద్రనాథ్ రెడ్డి చేపల చెరువుకు మాత్రమే ఉపయోగపడుతున్నాయని, సర్వరాయసాగర్ నీళ్ళు రైతులకు నిల్ చేపలకు ఫుల్ అని ఎద్దేవా చేశాడు. ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి స్వలాభం కోసం కమలాపురం పంచాయతీని నగర పంచాయతీగా మార్చి పేద ప్రజలకు ఉపాధి పనులు లేకుండా వారి కడుపు కొట్టాడని అంతేకాకుండా రెండింతలు పన్నులు కట్టలేక పేదలుఅల్లాడుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంతీవ్రంగానష్టపోయిందని అది చూడలేక చంద్రబాబునాయుడు నాయకత్వంఅవసరం రాష్ట్రానికి ఉందని టిడిపిలో చేరానని వచ్చే ఎన్నికల్లో కడప, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కమలాపురం నియోజకవర్గాల గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. వచ్చేది రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన ప్రభుత్వ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర శివారెడ్డి అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

# న్యాయ విజ్ఞాన సదస్సు




కడప, జనవరి 29 (తరణం ప్రతినిధి) కడప జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ- కం- సీనియర్ సివిల్ జడ్జి- ఎస్.బాబా ఫక్రుద్దీన్ సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే చౌడమ్మ ఓల్డ్ ఏజ్ హోం నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూతల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 మరియు ఆంధ్రప్రదేశ్ తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంక్షేమ నియమావళి 2011 ను వివరించారు. సంరక్షణ , భద్రత కల్పించవలసిన వృద్ధులను విడిచిపెట్టిన, పరిత్యాగం చేసే విధంగా బుద్ధిపూర్వకంగా వ్యవహరించిన అట్టివారు శిక్షార్హులు అని అన్నారు. శిక్షాకాలం గరిష్టంగా మూడు నెలలు జైలు శిక్ష లేదా అపరాధ రుసుము గరిష్టంగా ఐదు వేల రూపాయలు లేదా రెండింటినీ కలిపి విధించ వచ్చును అని అన్నారు. అర్హులు తగిన సమాచారం కొరకు, సూచనలకు మరియు న్యాయ సేవల కై ప్రతి ఆర్డీవో ఆఫీసు నందు సంప్రదించగలరు అని అన్నరు. కడప జిల్లాలో మూడు ట్రిబ్యునల్స్ కలవు అవి రెవెన్యూ డివిజనల్ అధికారి కడప, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజంపేట, రెవెన్యూ డివిజన్ అధికారి జమ్మలమడుగు. అప్పిలేట్ అధికారిగా జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. మనోహర్ మరియు సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

# పెన్షనర్ల న్యాయమైన డిమాండ్స్ ను పరిష్కరించాలి

## -రాష్ట్ర జేపీసీ ఉప కార్యదర్శి హృదయరాజు

కడప జనవరి 29 (తరణం రాయలసీమ బ్యూరో)సుదీర్ఘ కాలం ప్రజలకు, ప్రభుత్వాలకు వారధులుగా నిలచి, పదవీ విరమణ చేసిన ప్రభుత్వ పెన్షనర్స్ ను తమ న్యాయమైన డిమాండ్ల సాధనకొరకు రోడ్డెక్కించే పరిస్థితిని తేవడం ఏ ప్రభుత్వానికి మంచిది కాదని , సుమారు 300మంది పైగా పెన్షనర్లు జిల్లాలోని నలుమూలల నుండి వయస్సును,ఆరోగ్యాలను లెక్కచేయకుండా వచ్చి నినాదాలే ఆయుధాలుగా ప్లే కార్డులు చేతబట్టి నినదించడం బాధాకరంగా ఉందని రాష్ట్ర జేపీసీ ఉప కార్యదర్శి హృదయరాజు అన్నారు ..ప్రతినెల1వ తేదీన పెన్షనర్స్ కు పెన్షన్ మంజూరు చేయమని రాష్ట్ర స్థాయి సమావేశాల్లో పలుమార్లు చెప్పినప్పటికీ ఈ ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని ఆయన ఆవేదన వ్యక్త పరిచారు. జిల్లా ప్రభుత్వపెన్షనర్ల సంఘ అధ్యక్షులు చెన్నారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ తగ్గించిన క్వాంటమ్ పెన్షన్ ను పెంచాలని, డి ఆర్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ నాగముని రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ రాధా కృష్ణ మాట్లాడుతూ గుర్తింపు పొందిన అన్ని అసుపత్రులలో ఈ హెచ్ ఎస్ క్రింద క్యాష్ లెస్ ట్రీట్ మెంట్ అందించాలని, పరిమితిని 5లక్షలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్ జి ఒ జిల్లా అధ్యక్ష,కార్యదర్సులు శ్రీనివాసులు, రవికుమార్ లు ధర్నా నుద్దేశించి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ తరువాత ఇక్కడకు



రావలసిందేనని,,పెన్షనర్ల సమస్యలన్నీ అందరికి సంబంధించినవే నని, తగ్గించిన క్వాంటం బెనిఫిట్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘ నాయకులు ఇలియాస్,రమణారెడ్డి, సంఘమేశ్వర్ రెడ్డి ప్రసంగిస్తూ పెన్షనర్స్ సమస్యల సాధనకు ఎల్లప్పుడూ సహకరిస్తామని,పెన్షనర్స్ ఇంత ఐక్యంగా పోరాడటం గర్వము గా ఉందని చెప్పారు.రిటైర్డ్ ప్రిన్సిపాల్ మస్తాన్, బాలసుబ్రహ్మణ్యం,శ్రీనివాసులు, పెద్దన్న, బాలయెల్లారెడ్డి,వెంకటయ్య, లక్ష్మన్న, దేవదానం,బ్రహ్మయ్య,కొండారెడ్డి తదితర నాయకులు సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీశారు.అనంతరం వర్కింగ్ ప్రెసిడెంట్ నాగముని రెడ్డి, కోశాధికారి నగేష్ ల నేతృత్వంలో పెన్షనర్స్ సంఘ సభ్యులు చెంచిరెడ్డి, శంకరయ్య,సుబ్బారాయుడు, సుబ్బారెడ్డి, నాగయ్య తదితరులతో కలసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డి ఆర్ ఒ గంగాధర గౌడ్ కు అందించారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.